

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 11 జనవరి 2026 | 14 పేజీలు


## వికసిత్ భారత్ జీ రామ్ జీ చట్టంతో

# గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ



- ఎంఎన్ఆర్ఈజీఏకు కొత్త పేరు
- 125 రోజుల ఉపాధి హామీకి చట్టబద్ధత..
- గ్రామీణ మౌలిక వసతులపై ఫోకస్
- పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి చెల్లింపు.



2లో

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఉపాధి హామీ పథకానికి కొత్త రూపం వచ్చింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ ఉ జీ రామ్ జీ బిల్‌ఉ2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో ఇది అధికారికంగా చట్టంగా మారింది. ఇప్పటివరకు అమలులో ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఈజీఏ)కు బదులుగా ఇకపై వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) అమల్లోకి రానుంది.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

- క్రీడలతో స్నేహభావం, ఐక్యత పెంపొందుతుంది
- యువత మత్తుకు బానిస కావద్దు
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య కోరుట్ల**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా శరీర దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహద పడతాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు స్మారకార్థం నిర్వహిస్తున్న కోరుట్ల ప్రీమియర్ లీగ్--2026 (సెషన్--6) క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలన్నారు. క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించి, ఐక్యతను బలపరుస్తాయని తెలిపారు. యువత గంజాయి తదితర మాదకద్రవ్యాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని హితవు పలికారు. మాదకద్రవ్యాల వినియోగం చట్టరీత్యా (మిగతా 2లో)



## అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సూర్య వేములవాడ**

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం అయిన శాత్రాజుపల్లి 1 వార్డు,2 వార్డు పరిధిలో 23 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాలని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నిలబడి వాటిని పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారు. శాత్రాజుపల్లి సూమరు 1 కోటి 43 లక్షలతో పేద ప్రజలకు ఉపయోగ పడేల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందన్నారు. ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడమా వలన చుట్టూ పక్కల గ్రామాలకు శాత్రాజుపల్లి ఒక హబ్ గా మారుతుందని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రి ప్రారంభం చేసుకుందామన్నారు.సుమారు 15 లక్షలతో ప్రధాన కూడలిలో నూతన జంక్షన్ సుందరీకరణ పనులు జరుగుతున్నాయనీ తెలిపారు. 45 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని వాటి నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇందులో అడుగు (మిగతా 2లో)

# వికసిత్ భారత్ జీ రామ్ జీ చట్టంతో...గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

**- 100 రోజుల నుంచి 125 రోజులకు ఉపాధి విస్తరణ**



కొత్త చట్టం కింద గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం లేని కూలీలు, పని చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారికి ఏడాదిలో 125 రోజుల వేతన హామీ ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చట్టబద్ధ హామీ ఇచ్చింది. 2005లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల ఉపాధి మాత్రమే ఉండేది. కొత్త చట్టంతో గ్రామీణ కుటుంబాల ఆదాయం పెరగడంతో పాటు వలస కూలీల సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**- గ్రామీణ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

వీబీఉజీ రామ్ జీ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, రహదారులు, నీటి సంరక్షణ పనులు, పర్యావరణ పరిరక్షణ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. సురక్షిత తాగునీటి వనరుల కల్పనకు సంబంధించిన పనుల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పాదకత పెరగడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొంది.

**- రైతులు, కార్మికులకు ద్వంద్వ ప్రయోజనం**

ఈ చట్టం ద్వారా కేవలం కూలీలకే కాకుండా రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుందని కేంద్రం స్పష్టం చేసింది. నీటి వనరుల అభివృద్ధి, గ్రామీణ రహదారుల నిర్మాణం వల్ల వ్యవసాయ రంగానికి అనుబంధ మౌలిక వసతులు బలపడతాయని తెలిపింది. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ రావడంతో రైతులకు మార్కెట్లకు చేరువ పెరిగే అవకాశముందని పేర్కొంది.

**- ఖర్చుల భారం: కేంద్రం ఉ రాష్ట్రాల వాటా**

కొత్త చట్టం ప్రకారం పథకం కింద అయ్యే మొత్తం వ్యయంలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. అయితే ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ వంటి ప్రత్యేక ప్రాంతాల్లో ఖర్చులో 90 శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ నిధుల సమీకరణ విధానం రాష్ట్రాలపై ఆర్థిక భారం పెంచుతుందని ప్రతిపక్షలు విమర్శిస్తున్నాయి.

**- పని లభించకపోతే నిరుద్యోగ భృతి**

ఈ పథకం కింద దరఖాస్తు చేసిన వ్యక్తికి 15 రోజుల లోపు పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే సమకూర్చాలి. ఈ నిబంధన పాత చట్టంలో ఉన్నప్పటికీ, కొత్త చట్టంలో దీనికి మరింత స్పష్టత ఇచ్చారు.

**- 'వికసిత్ భారత్ ఉ 2047' లక్ష్యనికి అనుసంధానం**

"2047 నాటికి అభివృద్ధి చెందిన భారతు అనే జాతీయ దార్శనికతకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధికి స్పష్టమైన దారిని ఈ చట్టం చూపుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందిస్తూ గ్రామీణ ప్రజల జీవనోపాధులను బలోపేతం చేయడమే లక్ష్యమని వెల్లడించింది.

**- ప్రతిపక్షల అభ్యంతరాలు**

అయితే ప్రతిపక్షలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఇచ్చినట్లుగా కనిపిస్తున్నప్పటికీ, ఆర్థిక భారం మాత్రం రాష్ట్రాలపైనే మోపుతున్నారని విమర్శిస్తున్నాయి. పాత ఎంఎన్ఆర్ఈజీఏ పథకంలోని హక్కుల స్వరూపం తగ్గిపోతుందనే ఆందోళన కూడా వ్యక్తం చేస్తున్నాయి.గ్రామీణ ఉపాధి, మౌలిక వసతులు, జీవనోపాధి రంగాల్లో కీలక మార్పులకు దారితీయనున్న వికసిత్ భారత్ ఉ జీ రామ్ జీ చట్టం రానున్న రోజుల్లో గ్రామీణ భారత ముఖచిత్రాన్ని ఎంతవరకు మార్చగలదన్నది కాలమే నిర్ణయించనుంది.

# అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి

(మొదటి పేజీ తరువాయి)

స్థలం లేని 11 మందికి బస్ డిపో పక్కన ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సుమారు 1,2 వార్డులకు 4 కోట్లపై చిలుకు నిధులు కేటాయించామని తెలిపారు.గత 50 సంవత్సరాలుగా వేములవాడ పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయనీ, గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి కేవలం రంగు రంగుల వీడియోల్లో మాత్రమే చేపట్టారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో సుమారు 2000 మంది అడుగు జాగా లేని ప్రజలకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. 10 కోట్లతో మురుగు నీరు గుడి చేరవు,మూలవాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గతఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల ఊబిలో ముంచారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమాన్ని ఎక్కడ ఆపడం లేదన్నారు.. కొత్తపేట చెరువు,బామట్ల కుంటలో నీటిని నింపుతామని హామీ ఇచ్చారుమున్నారం కాల్వలో ఏవైనా పిచ్చి మొక్కలు ఉంటే వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు.

**- ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన విప్**

1 కోటి 43 లక్షలతో నిర్మాణం అవుతున్న 30 పడుకల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వవిప్ పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,మున్సిపల్ కమిషనర్ అన్వేష్,మాజీ కౌన్సిలర్ సంగ హన్మవ్వ ,డీసీసీ ఉప అధ్యక్షులు సంగ స్వామి యాదవ్ నాయకులు లింగంపల్లి కిరణ్,పొన్నాల మోహన్,స్తంభశీపల్లి తిరుపతి, కిషన్,తిరుపతి,అంజయ్య కొమురయ్య,లక్ష్మి రాజాశీ తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

(మొదటి పేజీ తరువాయి)

నేరమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తోందని చెప్పారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, తమ నాన్న దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు పేరుతో క్రికెట్ క్రీడలను నిర్వహించడం గర్వకారణమన్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఈ తరహా టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంగా క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజెంగి నందయ్య, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, జువ్వాడి శేఖర్ రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అడువాల జ్యోతి, శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, జిందం లక్ష్మీనారాయణ కేరళ స్కూల్ కరస్పాండెంట్ ఎం.ఏ. బారి తదితరులు పాల్గొన్నారు.






## కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్ష నటరాజన్ సూచనల మేరకు ఈ నియామకం జరిగింది. తనపై అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను కార్పొరేషన్‌పై ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్ష నటరాజన్‌తో పాటు పార్టీ అగ్రనేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహం నెలకొనగా, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

**- ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**సూర్య కరీంనగర్**



స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. జనవరి 12న తెలంగాణ యువజన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వివేకానంద జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆయన తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత దేశానికి వెన్నెముక అని, వివేకానంద బోధనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు .తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తి నేనీ శ్రీనివాస్ మాట్లాడుతూ, జ్యోతి నగర్ శివా థియేటర్ ఎదుట ఉన్న స్వామి వివేకానంద కాంస్య విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, సామాజిక సేవల్లో విశిష్ట సేవలందించిన యువతకు యువసేవ పురస్కార్--2026 అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అవార్డు కమిటీ చైర్మన్ చల్ల హరి శంకర్, జిల్లా కన్వీనర్ వొడ్నాల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు జక్కని సాయిరాం, పటేల్ సుధీర్ రెడ్డి, గంగాధర చందు, బొంకూరి మోహన్, అన్వేష్, మహేందర్, సుస్మిత, కిరణ్ మయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ రైతు పొలం బాట

**సూర్య తంగళ్లపల్లి**



గడ్డి లచ్చపేట గ్రామంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ సెస్ పరిధిలో అన్ని మండలాలలో రైతు పొలం బాట కార్యక్రమం చేపట్టామని, రైతులు పొలాల వద్ద ట్రాన్స్ఫార్మర్లు, పోల్స్ ఎక్కి ఫీజు వైర్లు వేయడం చేయవద్దని ఇలా చేయడం వల్ల కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని,సెస్ సిబ్బంది ద్వారానే విద్యుత్ మరమ్మతులు చేయించుకోవాలని,తద్వారా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగటి అంజయ్య,ఏడీఈ గోపీనాథ్ ,ఏఈ మధుకర్,సెస్ సిబ్బంది,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు హరిదాసుల వేషధారణలతో గంగిరెద్దులు గొబ్బెమ్మలతో సంక్రాంతి ప్రత్యేకతను తెలియజేస్తూ విద్యార్థినిలకు రంగవల్లి పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర సైబర్ ప్రధాన నిందితుడు అరెస్ట్

## - ఏఎస్పీ రుత్విక్ సాయి

**సూర్య, వేములవాడ**

అంతరాష్ట్ర సైబర్ ప్రధాన నిందితుడు లక్కీ కుమార్ ఏ సదానంద్ కుమార్ ని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు ఏఎస్పీ రుత్విక్ సాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ వివరాలు వెల్లడించారు. బీహార్ రాష్ట్రం బహుదూర్పుర్ గ్రామానికి చెందిన లక్కీ కుమార్ గుర్తించడం జరిగిందన్నారు. గతంలో హైదరాబాద్‌లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ జీవించగా, వ్యాపారం సరిగా సాగకపోవడంతో బీహార్‌కు తిరిగి వెళ్లాడన్నారు. అనంతరం ఆన్‌లైన్ లోన్ల పేరుతో ప్రజలను మోసం చేయాలని పథకం రూపొందించాడనీ, అందులో భాగంగా నిందితుడు తన




సహచరులైన అనిల్ నాయక్, బోడ రజిత మరియు భరత్ రాజ్లతో కలిసి ఫేస్‌బుక్‌లో ఇండియా బుల్స్ ధని ఫైనాన్స్ అనే పేరుతో నకిలీ పేజీని సృష్టించి, తక్కువ వడ్డీ రేట్లతో లోన్లు ఇస్తామని ప్రచారం చేసాడన్నారు. బాధితుల నుంచి ఆధార్ కార్డు, పాన్ కార్డు తదితర గుర్తింపు పత్రాలు సేకరించి, లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసి, అనంతరం లోన్ మంజూరు చేయకుండా మోసం చేసినట్లు గుర్తించామన్నారు. దేశవ్యాప్తంగా ఎన్సీఆర్పీ పోర్టల్ నందు 30 ఫిర్యాదులు ఉన్నవని, గతంలో ముగ్గురు నిందితులను రిమాండ్‌కి తరలించడం జరిగిందని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్ తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్ లోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింక్స్, ఫేస్‌బుక్ పేజీలను నమ్మి వ్యక్తిగత వివరాలు లేదా డబ్బులు పంపవద్దని పోలీసులు హెచ్చరించారు.

### జాతీయ, సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు

# ఇల్లంతకుంట హైస్కూల్ విద్యార్థిని ఎంపిక

## - అభినంధించిన సర్పంచ్, హెచ్ఎం, ఉపాధ్యాయులు



**సూర్య, ఇల్లంతకుంట**

జాతీయ, సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న వోడ్నాల రేష్మ అనే విద్యార్థిని ఎంపికైనట్లు ప్రాజెక్టు గైడ్ ఉపాధ్యాయుడు వుడత మహేష్ చంద్ర శనివారం ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లా లోని శ్రీ విద్యానికేతన్ తేదీ హైస్కూల్లో ఈ నెల7వ తేదీనుండి 9 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి రాజ్యస్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని-2026 ఇల్లంతకుంట హై స్కూల్ విద్యార్థిని వొడ్నాల రేష్మ రూపొందించిన స్మార్ట్ గ్లౌజ్ అనే ప్రాజెక్టు హెల్త్ అండ్ హైజిన్ అనే ఉప అంశం నందు ఉత్తమంగా నిలిచి జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక అయింది. ఈ ప్రాజెక్టుకు గైడ్ ఉపాధ్యాయులుగా జీవశాస్త్రం బోధిస్తున్న వుడత మహేష్ చంద్ర వ్యవహరించారు. గ్రూపు కేటగిరిలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి జనవరి 18 నుండి 23 తేదీలలో హైదరాబాద్ లోని గౌడ్యం స్కూల్, కొల్లూరు, ఆర్.సి.పురంలో నిర్వహించే సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు కూడా ఎంపిక కాబడింది. రూపొందించినటువంటి స్మార్ట్ గ్లౌజ్ అనే ప్రాజెక్టు ఎవరైతే పక్షవాతానికి గురై మాట్లాడలేని పరిస్థితిలో ఉన్న, పుట్టుకతో మూగ వారీగా పుట్టిన వారికి ఇతరత్రా కారణాలతో మాట్లాడ లేని పరిస్థితిలో ఉన్నటువంటి వ్యక్తులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పరికరము మనం చేతికి ధరించే గ్లౌజ్‌కు వివిధ రకాల సెన్సార్లను ఉపయోగించి తయారు చేయడం జరిగింది. చేతికి ఉండే ఐదు వేళ్లకు తొడిగినటువంటి గ్లౌజ్కి యొక్క బొటనవేలుకు తొడిగిన సెన్సార్ మెయిన్ సెన్సార్‌గా ఉంటూ మిగతా నాలుగు వేళ్ళను వివిధ రకాల అవసరాలకు సంబంధించినటువంటి సెన్సార్లను అమర్చడం జరిగింది. ఎప్పుడైతే బొటన వేలుకి ఉన్నటువంటి మెయిన్ సెన్సార్ మిగతా వేళ్లకు ఉన్నటువంటి ఒక్కొక్క సెన్సార్‌కి తగిలించినప్పుడు వివిధ రకాలైనటువంటి అవసరాలకు సంబంధించిన మెసేజ్ ను మానిటర్లో అంతేకాకుండా దానికి అమర్చినటువంటి లౌడ్ స్పీకర్ ద్వారా మనకు తెలియజేయడం జరుగుతుందని, వారికి సౌకర్యవంతంగా వుండే ప్రతి అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం. ప్రేమలత, ఉపసర్పంచ్ మూగు నాగరాజు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కూనబోయిన వినోద, ఉపాధ్యాయులు,గ్రామస్థులు, విద్యార్థినిని, గైడ్ ఉపాధ్యాయులు మహేష్ చంద్రను అభినందించారు.



# ముస్తాబాద్ పట్టణ వాసికి సామజిక కార్యకర్త ప్రవాసి అవార్డు సత్కారం

## - సామజిక కార్యకర్త ప్రవాసి జనగామ శ్రీనివాస్

**సూర్య,ముస్తాబాద్**

ప్రవాసి భారతీయ దివాస్ జనవరి 2026 తేదీ 9వ నాడు గాంధీ విదేశాలనుండి తిరిగి వంచిన దినం సందర్భంగా అప్పటి ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్‌పాయి, నాడు నా ప్రవాసి భారతీయ దివాస్‌గా ప్రకటించారు,సందర్భంగా ఎన్నారైలకు వివిధ దేశల్లో ఉన్నా సామాజిక కార్యకర్తలుగా కొందరికి బిజినెస్ ఉంటూ అనేక రకాల సేవలు అందిస్తూ కొందరు వివిధ రంగాల్లో ఉన్నా వాళ్లను గుర్తించి అవార్డ్స్ ను జనవరి 9, తేదీన



నా ప్రవాసి భారతీయ దివాస్ అవార్డ్స్ ఫంక్షన్ టెక్ మహీంద్రా ఆడిటోరియం హైటెక్ సిటీ హైదరాబాద్ లో కార్యక్రమం ఏర్పాటు చేశారు, ముఖ్య అతిథులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీ బోనగిరి, శ్రీ పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆర్మూర్, వినోద్ కుమార్, అంబస్సాడోర్, ఎన్నారై చైర్మన్ అడ్వైసర్ కమిటీ తెలంగాణ ప్రభుత్వం మంద భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ నంగి దేవేందర రెడ్డి, భరత్ ప్రవాసి ఫౌండేషన్ చైర్మన్, చేతుల మీదుగా జనగామ శ్రీనివాస్ సామజిక కార్యకర్త ప్రవాసి అవార్డు సత్కరించారు, ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషం నన్ను గుర్తించి అవార్డు ప్రకాటించిన కమిటీకీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఎంఆర్ రేడియల్ గేట్ల నుండి నీటి విడుదల

### - దిగువ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, బోయినపల్లి**

మానువాడ వద్దగల మిడ్ మానేర్ రిజర్వాయర్ ఉన్నతాధికారుల సూచనల మేరకు ఎంఎంఆర్ రేడియల్ గేట్ల నుండి శనివారం 2:00 మధ్యాహ్నంకు దిగువకు 250ఎం నీటిని విడుదల చేస్తారు. దిగువ గ్రామాలకు సంబంధించిన పోలీసు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మీడియా వారు గ్రామస్తులను అప్రమత్తం చేయాలని కోరుతున్నాము. అలాగే నదిలో ఉన్న మోటార్లను వీలైనంత త్వరగా తొలగించాలని కోరుతున్నాము.



## దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ దుబ్బ రాజన్న స్వామి జాతర పోస్టర్‌నువేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రమాదేవి చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ నెల 17, 18 తేదీలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న జాతర సందర్భంగా గ్రామస్తులు మరియు జాతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులతో జాతరను సంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జాతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పుస్తెలతాడు చోరీపై కేసు నమోదు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన కత్తి వేణు, తల్లికి ఆరోగ్యం బాగా లేనందున ఇంట్లో ఒంటరిగా ఉండడంతో ఈ నెల 9న మధ్యాహ్నం ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెల తాడు దొంగిలించారని వేణు తెలుపగా ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘటనా స్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకొని విచారణ చేపట్టారు.

## ఆయకట్టు రైతుల ప్రయోజనాల కోసం మిడ్ మానేరు స్పిల్వే నుంచి నీరు విడుదల

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని కంది కట్కూర్ -పొత్తూర్ గ్రామాల రైతులు సాగు నీటి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శనివారం ఎస్సారెస్పీ అధికారులు మిడ్ మానేరు రిజర్వాయర్ స్పిల్ వే రిడియల్ గేట్లు ఎత్తి 250 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు ముస్కానీపేట సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి తెలిపారు. నీరు విడుదల చేయడంతో ఆ కాలువ అనుకోని వున్న ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నీటి విడుదలతో చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ ప్రాంత రైతులకు సాగునీటి ప్రయోజనం చేకూరుతుందన్నారు.

## న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రికెట్ పోటీలు

### - న్యాయవాదుల జట్టు గెలుపు

**సూర్య, వేములవాడ**



వేములవాడ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్‌లకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్ నేతృత్వంలో శనివారం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ పోటీలను వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబులు ఒక జట్టుగా, న్యాయవాదులు ఒక జట్టుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఎంతో రసవత్తరంగా సాగిన క్రికెట్ ఆటను సీనియర్ సివిల్ జడ్జి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వీక్షించారు. క్రీడాకారులకు సీనియర్ సివిల్ జడ్జి టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో బారా అసోసియేషన్ కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, విద్యాసాగర్ రావు, శ్రీనివాస్, జనార్ధన్, క్రాంతి కుమార్, సుధాకర్ రెడ్డి, పొత్తూరి అనిల్ కుమార్, దివాకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 లోగా గ్యాస్ ఈ కేవైసీ చేసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

గృహోపకర వంట గ్యాస్ వినియోగదారులు ఈనెల 31వ తేదిలోగా బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణికత(ఈ కేవైసీ) చేసుకోవాలని హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజెన్సీ అధినేత, తెలంగాణ వంట గ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పివి మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ పిఎం ఉజ్వల యోజన వినియోగదారులతో సహా ప్రభుత్వ రంగ సంస్థలు అందించే ఐఓసిఎల్/ బిపిసిఎల్/ హెచ్పీసిఎల్ వంట గ్యాస్ వాడకం దారులు బయోమెట్రిక్ ఆధార్ ప్రమాణీకరణ చేసుకోవాలని అన్నారు. మొదట డిసెంబర్ 31కి చివరి రోజు అని ప్రకటించినప్పటికి, అయితే ఎక్కువ సంఖ్యలో ఈ కేవైసి చేసుకోనందున మరొక అవకాశాన్ని కస్టమర్లకు ఇస్తూ జనవరి 31 వరకు అడుగు పొడగించారని అన్నారు. స్వయంగా ఈ కేవైసి చేసుకునే వారు ఆయిల్ కంపనీ ఐఓసిఎల్/ బిపిసిఎల్/ హెచ్పీసి ఎల్ మొబైల్ ఆప్



ద్వారా ఈ కేవైసి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఓఎంసి, యుఐడిఏఐ యొక్క ఆధార్ ముఖ గుర్తింపు ఆప్ డౌన్ లోడ్ చేసుకోవడానికి ప్రత్యేకంగా ఇచ్చిన క్యూఆర్ కోడ్ పొందుపరిచారని, దానిని స్కాన్ చేసుకోవచ్చని, వెబ్‌సైట్ సందర్శించి సదుపాయం పొందవచ్చన్నారు. గ్యాస్ కనెక్షన్లు పొందిన ఏజెన్సీలో కానీ యల్.పి.జి డెలివరీ బాయ్ ద్వారా ఈ కేవైసి చేసుకోవడాని అవకాశం వుందని ఆయన తెలిపారు.ఈ కేవైసి చేయకపోతే గ్యాస్ రాయితీలు ఆగడమే కాక కనెక్షన్లు రద్దయ్యే అవకాశం ఉందని, ఇది సాధారణ కస్టమర్లకు కూడా వర్తిస్తుందని తెలిపారు.

## జనవరి 19న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**సూర్య, వీణవంక**



జనవరి 19న సిఐటియు ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ లు పేర్కొన్నారు. శనివారం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో బస్టాండ్ ఆవరణలో కరపత్రం ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ... సిఐటియు, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేసేందుకు, గ్రామస్థాయి నుండి మండల స్థాయి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు దశల వారి ఆందోళన పోరాటాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వీణవంక మండల కన్వీనర్ రవి యాదవ్,గుంపుల సంపత్, బొంగోని రాజు, కమారుద్దీన్ సాల్మన్, పోచయ్య, పశుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఘనంగా ప్రారంభం

**సూర్య, కరీంనగర్**



అల్ఫోర్స్ విద్యాసం స్థల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో రెండు రోజుల అల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ను విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేం దర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించి, తరగతి గదిలో ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పిస్తాయని తెలిపారు. క్రీడలు విద్యార్థుల జీవితంలో తప్పనిసరి అని, దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి భవిష్యత్ కెరీర్‌కు దోహద పడతాయని పేర్కొన్నారు. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, ధోని, రోహిత్ శర్మ, స్మృతి మందానా, హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని విద్యా ర్థులకు సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు క్రీడా స్ఫూర్తి పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ పోటీలకు వరంగల్, భైంసా, నిర్మల్, మంచిర్యాల, ఆర్మూర్ తో పాటు మహారాష్ట్రలోని వని ప్రాంతాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రారంభ మ్యాచ్‌ల్లో దాష్ జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌కు చేరిన సిఎం కప్ క్రీడాజ్యోతి

**సూర్య, హుజురాబాద్**



సిఎం కప్ క్రీడా జ్యోతి శనివారం హుజురాబాద్ పట్టణానికి చేరింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయడానికి క్రీడా జ్యోతిని కరీంనగర్ నుండి హుజురాబాద్ కు తీసుకొని రాగా సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ హుజురాబాద్ ప్రాంత క్రీడాకారులు స్వాగతం పలికి పట్టణ వీధుల గుండా జమ్మికుంటకు పంపించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, టిజిపేట గౌరవ అధ్యక్షులు సొల్లు సారయ్య, ఎస్జిఎఫ్ హుజురాబాద్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, కే. రేణుక, పత్తి రాజు, రాజ్ కుమార్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## శివాలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రతాప వాడ శివాలయంలో శనివారం బిజెపి నాయకులు శివునికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమనాథ్ మందిరం పై గజినీ మహమ్మద్ 1026 సంవత్సరంలో దాడి చేయదం జరిగిందని, విశ్వాసం, నాగరికతకు సంబంధించిన గొప్ప చిహ్నాంపై అనాగరిక దండయాత్ర జరిగి 2026 సంవత్సరంకు 1000 సంవత్సరాలు పూర్తయిందన్నారు. సోమనాథ మందిరం 1000 సంవత్సరాల సహనాన్ని, పునర్జీవనాన్ని నిరంతరం నిలబడ్డానికి గుర్తుగా మనం సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, శశిధర్, రాజశేకర్, రమేష్, సంజీవ రెడ్డి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో రాబోయే సమ్మక్క - సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత ఏర్పాట్లపై హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతితో కలిసి వన దేవతలను తీసుకెళ్ళు మార్గాన్ని శనివారం సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకలు, పార్కింగ్ సౌకర్యాలు, శాంతి భద్రతలు, అత్యవసర సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జాతర సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భక్తులు పోలీసు శాఖకు సహకరించి, ఎవరిని రెచ్చగొట్టే మాటలు మాట్లాడకుండా, శాంతియుతంగా జాతరను నిర్వహించి విజయవంతం చేయాలని ఏసిపి విజ్ఞప్తి చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు వంతడుపుల సంపత్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. శనివారం మృతిని అంత్యక్రియల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. అలాగే హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మేకల సమ్మయ్య ఇటీవల మృతి చెందగా మృతిని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## కోటా పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ నగరం లోని రేకుర్తిలో గల కోటా పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, పంట గుత్తులు, బంతిపూల అలంకరణలతో సాంప్రదాయ వాతావరణాన్ని ప్రతిబింబించేలా ముస్తాబు చేశారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని వేడుకలను మరింత ఆకట్టుకునేలా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే గొప్ప పండుగ అని అన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక విలువలు అలవర్చుకోవడం అవసరమని, రైతుల కష్టాన్ని గుర్తు చేసే పండుగగా సంక్రాంతి కి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి పాటలు, జానపద నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




## సారంగం కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణ 7 వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు అజాతశత్రువుగా పేరు పొందిన సారంగం మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి ఓదార్చుతున్నారు.జమ్మికుంట పట్టణంలో గురువారం మృతి చెందిన మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబులు పరామర్శించారు మృతుని భార్య పిల్లలను ఓదార్చి వారి కుటుంబానికి తాము అండగా ఉంటానని హామీ ఇచ్చారు వీరి వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ

**- ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఘన స్వాగతం**

**సూర్య, శంకరపట్నం**

మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు బసవయ్య నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. జాతీయ రహదారిపై ప్రారంభమైన ఈ ర్యాలీ, మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఉత్సాహంగా కొనసాగింది.కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ హోరెత్తించారు. తమ నియోజకవర్గ ఎమ్మెల్యేకు రాష్ట్ర స్థాయిలో కీలక పదవి దక్కడంపై కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఈ సంఘీభావ ర్యాలీని విజయవంతం చేశారు.



# చైనీస్ మాంజా విక్రయించినా, వాడినా కఠిన చర్యలు

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ హెచ్చరిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయాలు, నిల్వ, వినియోగంపై కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కఠిన ఆంక్షలు విధించింది. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ మాట్లాడుతూ, పర్యావరణానికి, ప్రాణకోటికి ముప్పుగా మారిన చైనీస్ మాంజాపై పూర్తిస్థాయిలో నిషేధం అమలులో ఉందని స్పష్టం చేశారు. పదునైన నైలాన్ దారం వల్ల పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా పక్షులు, మూగజీవాల ప్రాణాలకు ఇది పెనుముప్పుగా మారిందన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా చైనీస్ మాంజా అమ్మకాలను అరికట్టడానికి ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలను (Special Enforcement Teams) రంగంలోకి దింపారని తెలిపారు.



షాపులు, గోదాములపై నిరంతరం నిఘా ఉంచామని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి చైనీస్ మాంజాను తయారు చేసినా, విక్రయించినా లేదా నిల్వ ఉంచినా అటువంటి వారిపై చట్టపరంగా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని కమిషనర్ హెచ్చరించారు. పతంగి ఎగురవేసేందుకు కేవలం సాధారణ కాటన్ దారాలను (Cotton Thre ads) మాత్రమే వాడాలి. విద్యుత్ లైన్ల దగ్గర, రద్దీగా ఉండే రోడ్ల పైన, జనసమ్మర్థం ఉన్న ప్రాంతాల్లో పతంగులు ఎగురవేయవద్దని సూచించారు.మీ పరిసరాల్లో ఎవరైనా చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని కోరారు.వచ్చే సంక్రాంతి పండుగను ఎటువంటి ప్రమాదాలు లేకుండా, సురక్షితంగా జరుపుకోవాలని కమిషనర్ గౌష్ ఆలం ప్రజలకు పిలుపునిచ్చారు.

# మానసాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మానస దేవి ఆలయంలో సోమనాథ్ స్వాభిమాన పర్వం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1026 జనవరిలో ఘజనీ మహమ్మద్ అమర్నాథ్ ఆలయం పై దాడి చేసి మందిరాన్ని కూల్చివేశాడు. విశ్వాసం, నాగరికతకు సంబంధించిన ఈ గొప్ప చిహ్నంపై అనాగరిక దండయాత్ర జరిగి 2026 సంవత్సరంకు 1000 సంవత్సరాలు పూర్తయింది. సోమనాథ్ మందిరం ఈ 1000 సంవత్సరాల సహనాన్ని, పునరుజ్జీవనాన్ని నిరంతరం నిలబడ్డానికి గుర్తుగా మనం ఈ సంవత్సరాన్ని సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటున్నాము.



1000 సంవత్సరాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఆలయం ఇప్పటికీ సగర్వంగా, వైభవోపేతంగా నిలబడింది. సోమనాథ్ వైభవాన్ని పునరుద్ధరించడానికి జరిగిన నిరంతర, సమిష్టి ప్రయత్నాలకు ఇది చిహ్నం. మందిర నిర్మాణం 75వ వార్షికోత్సవం కూడా 2026 లోనే జరుగుతుంది 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెరిచారు. 1026 దండయాత్ర మూడు రోజుల పాటు కొనసాగింది. ఈ హృదయ విధారక గాయాన్ని స్మరించుకుంటూ సోమనాథ్ సమగ్రతకు నిరాజనం అర్పిస్తూ, ఈరోజు మానసా దేవి ఆలయంలోని శివునికి ఓంకార మంత్రం పఠించి అభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది. వీరి వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మనసాదేవి టెంపుల్ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మచ్చ మురళీకృష్ణ, సందవేని ప్రశాంత్ యాదవ్, టేకు అనిల్, బద్దం వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, బద్దం శివరెడ్డి, కాటిపెల్లి అజయ్ రెడ్డి, సన్నీ, ఆలయ ప్రధాన అర్చకులు పెండ్యాల అమర్ నాథ్ శర్మ పాల్గొన్నారు.

## సీఎం కప్ యోగా పోటీలు కరీంనగర్లో నిర్వహించాలి

**సూర్య కరీంనగర్**



చీఫ్ మినిస్టర్స్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలు కరీంనగర్లో నిర్వహించాలని తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాదులో శనివారం జరిగింది. సీఎం కప్ సన్నాహక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలో భాగంగా జిల్లాలో విశేష ఆదరణ యోగా పోటీలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా తొలిసారిగా నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహిస్తుండడంతో కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలో ఉన్నాయని, అదేవిధంగా స్పోర్ట్స్ స్కూలు అకాడమీ క్రీడాకారులు చదువుతున్న జిల్లా కేంద్రంలో, సొంత జిల్లాలో ప్రాతినిధ్యమై స్పష్టత నివ్వాలన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేనారెడ్డి స్పోర్ట్స్ అథరిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్ర మంలో తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు జాల మనోహర్ పాల్గొన్నారు

## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్**



భగత్‌నగర్, కరీంనగర్ లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్లో పంటల పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని గ్రాండ్‌గా వేడుకలు నిర్వహించారు. పీపీఏ విభాగం రూపొందించిన పొంగల్ టేబ్లా, ఎర్లీ ఇయర్స్ విద్యార్థులకు నిర్వహించిన భోగి పళ్ళు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంప్రదాయ గంగిరెద్దు ప్రదర్శనలు, జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పంటల పండుగ ప్రాముఖ్యత, రైతుల శ్రమపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీ అనుదీప్ సౌగాని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## శివాలయంలో బీజేపీ శ్రేణుల పూజలు

**సూర్య తిమ్మాపూర్**



నుస్తులాపూర్ లోని శివాలయంలోని శివలింగానికి అర్చకులు ఉరుమడ్ల కిరణ్ శర్మ మంత్రోచ్చారనల మధ్య శనివారం అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సాంస్కృతిక చిహ్నం సోమనాథ్ మందిరంపై అనాగరిక దండయాత్ర జరిగి 1000 ఏళ్ల సందర్భంగా అట్టి విచారక ఘటన ను గుర్తు చేసుకుంటూ దేశమంతా శివాలయాల్లో అభిషేకాలు చేయాలని బీజేపీ జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శివాలయంలో పూజలు నిర్వహించినట్లు తెలిపారు.భక్తులకు ఎల్లవేళలా సందర్శనార్థం నిర్మాణపనులను అభివృద్ధి చేసేలా ప్రధాని నరేంద్ర మోదీ కంకణబద్దులై ఉండటంపై దేశ ప్రజలు హర్షం చేస్తున్నట్లు పేర్కొన్నారు.స్థానిక బీజేపీ నాయకులు దుర్సెట్టి రమేష్, వేల్పుల ఓదయ్య,కోతి రాజు,సుద్దాల సతీష్ పూజల్లో పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముగ్గులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని, లక్ష్మీదేవిని ఇంటికి ఆహ్వానించే శుభ సూచకాలని అన్నారు. సంక్రాంతి పండుగ సమయంలో ముగ్గుల వేసే ఆనవాయితి శుభాన్ని చేకూర్చడంతో పాటు దుష్టశక్తులను నివారిస్తుందని తెలిపారు.ఈ పోటీల్లో 310 మందికి పైగా మహిళలు పాల్గొని తమ సృజనాత్మకతను రంగురంగుల ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ప్రథమ స్థానం ఎస్. భాగ్యలక్ష్మికి రూ.3000, ద్వితీయ స్థానం పి. శ్రీకన్యకు రూ.2000, తృతీయ స్థానం ఎం. మౌనికకు రూ.1000 నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఆధునీకరించిన మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్ పునఃప్రారంభం

**సూర్య కరీంనగర్**



ప్రపంచ ప్రఖ్యాత ఆభరణాల బ్రాండ్ మలబార్ గోల్డ్ & డైమండ్స్ కరీంనగర్‌లో తన షోరూమ్‌ను ఆధునిక సౌకర్యాలతో పునఃప్రారంభించింది. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ సీనియర్ యాజమాన్య బృందం, విశిష్ట అతిథులు పాల్గొన్నారు. 6,896 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ మరింత విశాలంగా, కస్టమర్‌కు అనుకూలంగా రూపకల్పన చేయబడింది. పునఃప్రారంభం సందర్భంగా బంగారం, రత్నాల ఆభరణాలపై తరుగు ఛార్జీలలో 30 శాతం వరకు, వజ్రాల విలువపై 30 శాతం వరకు ప్రత్యేక రాయితీలు జనవరి 18, 2026 వరకు అందుబాటులో ఉంటాయని సంస్థ తెలిపింది. పారదర్శక ధరలు, బిఐఎస్ హాల్‌మార్క్ గోల్డ్, సర్టిఫైడ్ వజ్రాలతో నాణ్యతకు హామీ ఇస్తామని మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి వీర్ గాథ అవార్డుకు ఎంపికైన పారమిత విద్యార్థిని

**సూర్య కరీంనగర్**



రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించే వీర్ గాథ ప్రాజెక్ట్ 5.0, 2025 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా 1.92 కోట్ల మంది విద్యార్థులు ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత విభాగాలలో పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రీయ స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అన్ని రాష్ట్రాల నుంచి 100 మంది విద్యార్థులను “సూపర్ 100”గా ఎంపిక చేయడం జరిగింది.పారమిత హెరిటేజ్ పాఠశాలకి చెందిన 9వ తరగతి విద్యార్థిని కృతి యెన్నం జాతీయ స్థాయిలో వీర్ గాథ 5.0 “సూపర్ 100” విజేతలలో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గోపికృష్ణ తెలిపారు. వీర్ గాథ 5.0 ప్రాజెక్ట్ భారతదేశ యోధులు/శౌర్య అవార్డు విజేతల విజయాల గురించి కవిత, పేరా, వ్యాసం, పెయింటింగ్ వంటి కళ-సమగ్ర కార్యకలాపాలపై నిర్వహించింది. న్యూఢిల్లీలోనీ కర్తవ్య పథ్‌లో జరిగే 2026 గణతంత్ర దినోత్సవ పరెడ్‌కు ప్రత్యేక అతిథిగా ఆహ్వానిస్తూ “సూపర్ 100” విజేతలను సత్కరిస్తారు.విద్యార్థినికి రూ.10,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం లభిస్తుంది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాద రావు, డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు,



వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు రాము,గైడ్ టీచర్ వినయ్ ఉపాధ్యా యులు విద్యార్థిని అభినందించారు.

## కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలపై అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులతో రంగోలి పోటీలు నిర్వహించగా, కిండర్ గార్టెన్ విద్యార్థులతో భోగి పండ్లు పోయడం, భోగి మంటలు, పాలు పొంగించడం, పొంగలి తయారీ వంటి సంప్రదాయ కార్యక్రమాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ రైతులకు ఉన్న ప్రాధాన్యతను, పంటల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గున్నాల అర్చన, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామ సర్పంచ్‌ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు

**సూర్య, రాయికల్**



మండలం లోని ధర్మాజీపేట్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన వాకిటి గంగారెడ్డిని గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు ఐలవేణి రాజేందర్,భాష ఎర్రన్న, దానవీని భూమన్న,లక్కం మధు,కుంభ మహేష్,ఆదిరెడ్డి,లక్కం శ్రీకాంత్,వినయ్, నూకల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.... జర భద్రం!

## - దొంగతనాలు జరగకుండా పోలీసుల సూచనలు పాటించండి - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రజలు ఇళ్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. పండుగ వేళ దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

**- ప్రజలకు ఎస్పీ ముఖ్య సూచనలు**

1.విలువైన వస్తువులు: బంగారం, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి. 2.బీరువా తాళాలను తమతో పాటే తీసుకెళ్లాలి. 3. ఇళ్లకు తాళం వేసి వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇస్తే, గస్తీ పెంచుతామని తెలిపారు. 4. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు, సెంట్రల్ లాక్ సిస్టమ్, సెక్యూరిటీ అలారాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరం. 5. ప్రయాణ వివరాలు, లొకేషన్లను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు. 6. ఇంటి ముందు న్యూస్ పేపర్లు, పాల ప్యాకెట్లు పోగు పడకుండా చూడాలని, రాత్రి పూట ఒక లైట్ వేసి ఉంచాలని సూచించారు. 7.బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించేటప్పుడు బంగారు నగలు ఉన్న బ్యాగుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. 8. కాలనీల్లో కొత్త వ్యక్తులు లేదా అనుమానితులు కనిపిస్తే వెంటనే 'డయల్ 100'కు కాల్ చేసి సమాచారం అందించాలి. చోరీల నియంత్రణకు రాత్రి గస్తీని ముమ్మరం చేశామని, ప్రజలు పోలీసులకు సహకరించి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు.



### అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో

# సంప్రదాయ వైభవంగా మకర సంక్రాంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో మేనేజ్‌మెంట్, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మకర సంక్రాంతి పండుగను భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా అలంకరించగా, విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా బాలికలు అందమైన రంగురంగుల ముగ్గులతో పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. బాలురు పతంగులు ఎగురవేసి సంక్రాంతి ఉత్సాహాన్ని పెంచారు. ఆటపాటలు, జానపద వాతావరణంతో పాఠశాల ప్రాంగణం పండుగ కళతో కళకళలాడింది. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ అరచినపల్లి జగన్మోహన్ రావు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి పట్ల గౌరవాన్ని, సంప్రదాయాలపై అవగాహనను పెంపొందిస్తాయని అన్నారు. సీఈఓ మదన్ మోహన్ రావు, అకడెమిక్ డైరెక్టర్ సరితరావు మాట్లాడుతూ, పండుగల ద్వారా విద్యార్థులకు విలువలు, సామాజిక స్పృహ అలవడుతుందని తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కట్ల మహేష్‌తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ మకర సంక్రాంతి వేడుకలు విద్యార్థులకు ఆనందాన్ని, సంస్కృతి పట్ల అవగాహనను పెంచుతూ విజయవంతంగా ముగిశాయి.





# కోతుల బెడదకు "కొండెంగ" ప్లాన్!

## - ఫ్లెక్సీతో వినూత్న ప్రయత్నం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాగినేడు గ్రామంలో గత కొంత కాలంగా కోతుల బెడద తీవ్రతరమైంది. ఇటీవల జరిగిన గ్రామసభలో సైతం గ్రామస్తులు కోతుల బెడదపై పాలకవర్గానికి అధికారులకు సమస్యను తెలిపారు. సుమారు 30 మంది గాయపడి ఆసుపత్రి పాలవ్వడంతో గ్రామస్తులు గ్రామసభలో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాన్ని చూసి చలించిన సర్పంచ్ సోమకుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి కోతులను హింసించకుండానే ఊరి నుండి పంపేందుకు ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. కోతులకు శత్రువులైన కొండెంగల భారీ ఫ్లెక్సీలను గ్రామం అంతటా ఏర్పాటు చేశారు. అడవి పందులు,ఏనుగులు, పులుల గింకారాలు వచ్చే సౌండ్ బాక్సులను ఏర్పాటు చేసి, కోతులను భయపెట్టి అడవి వైపు వెళ్లేలా చేస్తున్నారు.



**- మనుషుల రూపంలో కొండెంగలు**

పంచాయతీ సిబ్బంది కొండెంగ మాస్కులు ధరించి గ్రామంలో తిరుగుతూ కోతులు నివాస ప్రాంతాల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ... "కోతులను కొట్టడం లేదా బంధించడం కంటే, అవి భయపడి సహజంగానే అడవికి వెళ్లేలా చేయడమే మా లక్ష్యం. గ్రామసభలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఈ వినూత్న ఆలోచన చేశాం. తక్కువ ఖర్చుతో, ఎవరికీ హాని కలగకుండా చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని అన్నారు.

# నిజాలను నిర్భయంగా చాటి చెప్పే పత్రిక "సూర్య దినపత్రిక"

## - ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా...

## - సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై పి. ఉదయ్ కుమార్

**సూర్య ఎండపల్లి/ వెల్గటూర్**

నిజాలను నిర్భయంగా చాటి చెబుతూ, యధార్థ వార్తలను వాస్తవాలను ప్రజలకు చేరువ చేస్తున్న పత్రిక సూర్య అని వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ అన్నారు. స్థానిక రిపోర్టర్ చిలక సతీష్ , ఎండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నల్లాల కుమార్ లతో కలిసి సూర్య దిన పత్రిక క్యాలెండర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పత్రికా రంగంలో ఒక ప్రత్యేకత కలిగి ఉన్న పత్రిక సూర్య అని, సమాజ పరిస్థితులను అవగాహన చేసుకుని వాటిని ప్రజలకు చేరువ చేయడంలో దినపత్రిక చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న సూర్య దినపత్రిక ప్రజలకు వార్తలు అందించడంలో తనదైన ముద్ర వేసుకుందన్నారు, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పత్రికల ద్వారా ప్రచురింపజేసి అధికారులు పరిష్కారం చేయించడంలో తన వంతు సామాజిక బాధ్యతగా భావించి వార్తలు అందిస్తుందని తెలిపారు. ఈ ఆవిష్కరణలో పాత్రికేయులు బెత్తపు లక్ష్మీరాజ్యం పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎస్సీ సెల్ చైర్మన్‌గా తొలిసారి

**- కరీంనగర్‌కు కవ్వంపల్లి భారీ ర్యాలీ**

**- అభిమానుల ఘనస్వాగతం.. !**

**సూర్య తిమ్మాపూర్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులై తొలిసారిగా విచ్చేస్తున్న మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రేణికుంట టోల్ ప్లాజా వద్ద తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అలుగునూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలకు ఆహ్వానం

**- విజేతలకు భారీ బహుమతులు...!**

**సూర్య, వీణవంక**



సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని శివ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో మహిళలకు భారీ 'రంగవల్లిక' (ముగ్గుల) పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ నెల 13వ తేది మంగళవారం స్థానిక ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, ఆసక్తి గల మహిళలు తమ పేర్లను సోమవారం సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేసుకోవాలని, పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రథమ బహుమతికి రూ. 5,016, ద్వితీయ బహుమతికి రూ. 3,016, తృతీయ బహుమతికి రూ. 2,016, వీటితో పాటు పలువురికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేయబడతాయని నిర్వాహకులు తెలిపారు. పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం 98494 76128, 9177111947, 9912219788 నెంబర్ల కోసం సంప్రదించాలని, గ్రామ, పరిసర ప్రాంత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# గుండెపోటుతో యువ టెక్నీషియన్ మృతి

**సూర్య, సెంటినరీకాలనీ**



సెంటినరీకాలనీలో నివాసం ఉండి ప్రస్తుతం గోదావరిఖనిలో నివాసం ఉంటున్న అర్నకొండ ప్రేమ్ కుమార్ (37) శనివారం గుండె పోటుతో మృతి చెందారు. గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ విభాగంలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. అనుకోని రీతిలో గుండె పోటు రావడం విధి నిర్వహణలో మృతి చెందారు. పుట్టిన నాటి నుండి సెంటినరీకాలనీలో నివాసం ఉండే ఇతని మృతి పట్ల ఈ ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# శ్రీ వాగ్దేవిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో శ్రీ వాగ్దేవి డిగ్రీ కాలేజీలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో అందంగా అలంకరించి మామిడి తోరణాలు కట్టారు. విద్యార్థినీలు అందమైన ముగ్గులను వేసి పండుగ వాతావరణం నెలకొనేలా చేశారు. భోగి మంటలు వేసి నృత్యాలు చేశారు. అనంతరం కరెస్పాండంట్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... నేటితరం యువకులకు పండగ ప్రాశస్త్యాన్ని, విశేషాలను వివరించడానికి కళాశాలలో పండగ ఉత్సవాలను జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోరెడ్డి శంతన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు కొలిపాక రమేష్, భద్రయ్య, సంపత్, శ్రీనివాస్, వెంకటేష్, నవీన్, రమేష్, స్వప్న, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ మాల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నిక

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ మాల సంఘం అధ్యక్షుడుగా గుమ్మడి లక్ష్మినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే ఉపాధ్యక్షుడుగా మన్నే రమేష్ ఎన్నికయ్యారు. తమపై నమ్మకంతో మాల కుల సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసిన సందర్భంగా మాల సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మున్నూరు కాపు సామాజిక వర్గం ఒక తాటిపైకి రావాలి

## - మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య

## - అట్టహాసంగా పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో రాష్ట్ర వ్యాప్త పటేల్ క్రికెట్ 3వ ప్రీమియర్ లీగ్ పోటీలు శనివారం రెండవ రోజు హట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ హాజరయ్యి క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటి పైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 50 టీంలు నమోదు చేసుకున్నారని తెలిపారు. కావున యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గెలుపొందిన విజేతలకు మూడవ రోజున బహుమతి ప్రదానం అందిస్తున్నట్లు తెలిపారు. మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులను ఒక్కతాటిపైకి తేవడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహించడం వల్ల యువతలో చైతన్యం వస్తుందని తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులను పలువురు ముఖ్య అతిథులు అందజేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక ప్రెసిడెంట్ పొలాస నరేందర్, పోన్నెట్టి శంకర్ జిల్లా మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బండారి రాజ్ కుమార్ మెడికల్ అసోసియేషన్ నాయకులు, ఇప్పాపూల అజయ్ మాజీ కౌన్సిలర్, కొండ కనకయ్య మారం కుమార్ మాజీ కౌన్సిలర్ మున్నూరు కాపు సత్రం డైరెక్టర్ కూరగాయల మల్లేశం, తడగొండ మాజీ సర్పంచ్ చందం రమేష్, సంపత్ కుమార్, మడ్డపెల్లి శ్రీనివాస్, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, రాచమల్ల సుగునాకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వంగల రమేష్ పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ పై కాషాయ జెండా ఎగరేద్దాం

## - బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో శనివారం బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ రాజన్న గుడి దర్శనాలు నిలిపివేసి రెండు నెలలు కావస్తున్న ఎలాంటి డెవలప్మెంట్ లేదని, వేములవాడ ఊరిని డెవలప్మెంట్ పేరుతో ఎక్కడికక్కడ కూల్చివేతలు మాత్రమే చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగజేస్తున్న ఎమ్మెల్యేని విమర్శించారు. రాజన్న దర్శనం శివరాత్రి లోపు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి, వేములవాడ మున్సిపల్ పై కాషాయశీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలియజేశారు. జిల్లా ఇన్చార్జ్ గంగాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త విష్ చేయాలని అన్నారు. ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ వేములవాడలో కేవలం బిజెపితో మాత్రమే అభివృద్ధిసాధ్యమని గుర్తు చేస్తూ ఆకాశగంగా పైపులైను వంటి ఎన్నో పనులు ప్రజలకు చేసింది బిజెపి అని గుర్తు చేస్తూ ఈసారి బిజెపికి అవకాశం ఇస్తే వేములవాడను ఇంకా ఎంతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ప్రజలకు విన్నవించారు. ఈ కార్యక్రమానికి ముందుగా 1000 సంవత్సరాల క్రితం ఇదే జనవరిలో మొదటి జ్యోతిర్లింగమైన సోమనాథ్ ఆలయం ఎన్నో మార్లు ధ్వశీశంకు గురి చేయగా పూజలు ప్రారంభించడం జరిగిందని, భీమేశ్వరాలయంలో చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ నియోజక వర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ జిల్లా ౦ఎ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ మరియు మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు గడ్డమీద శీను పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రస్తాయి పోటీలకు అర్వపల్లి విద్యార్థిని ఎంపిక

**సూర్య, సారంగాపూర్**




ఈ నెల 24 రాష్ట్ర రాజధాని హైద రాబాద్ నగరంలో నిర్వహించే ఎట్లా వారు నిర్వహించే స్టూడెంట్ టాక్ కార్యక్రమానికి సారంగాపూర్ మండలంలోని అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదివే ఆయేషా బేగం పాల్గొనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్యుతు రెడ్డి తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రం లో జుబూూ వారు నిర్వహించిన ఇంగ్లీష్ TEDed Student Talk అనే పోటీలో Do Exams Measure Knowledge or Just Memeory అనే అంశములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని అయేషా బేగం, ఆంగ్ల భాషలో అద్భుతంగా ఉపన్యాసమిచ్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడినట్లు ఆయన వివరించారు. ఈ సందర్బంగా అయేషా బేగంను రాష్ట్రస్థాయికి తీర్చి దిద్దిన ఆంగ్ల ఉపాధ్యాయులు నాయిని రాజనర్సయ్య, విద్యార్థిని అయేషా బేగంను ప్రధానోపాధ్యాయులు మోతె అచ్యుత రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ముద్దం చంద్రశేఖర్, మమత, జహీర్, జక్కుల రవి, మహేందర్, వేణుగోపాల్, శివసాయి, వ్యాయామ ఉపాధ్యాయుడు షాబుద్దిన్, శ్యామసుందర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ భీమగోని సురేష్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీ లోని 30వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ భీమగోని సురేష్ శనివారం బిఆర్ఎస్ లో చేరారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సురేష్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో వాగ్దానాలు చేసి అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో చాలా మంది ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. బిజెపి సైతం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెటుట్టకోలేదని, అందుకే బిజెపిపై సైతం కోపంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ కోసం పోరాడేది గులాబీ పార్టీ అని ప్రజలు గ్రహించారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గట్టిగా అండగా నిలుస్తారని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని కొనసాగించిన విషయం అందరికి తెలిసిందేనని, అదే విధంగా రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీ లను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై నమ్మకంతో తిరిగి పార్టీలో చేరానని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, బిఆర్ ఎస్ నాయకులు దిల్ శ్రీనివాస్, ప్రభావతి రెడ్డి, రాజ్ కుమార్, భూసారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల మల్లాపూర్ గ్రామం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పుప్పాల రాములు, ఉపాధ్యక్షులుగా బోనాల రాజు, కోశాధికారిగా మార్కొండ అనిల్, కార్యదర్శిగా పుల్లెల సంపత్, డైరెక్టర్లుగా పుప్పాల శ్రీనివాస్, హరి సంపత్, చెట్టి మునేందర్, బోనాల వీర స్వామి, పొనుగంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సంఘం పురోభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని వాగ్దానం చేశారు. తమపై నమ్మకం ఉంచి, బాధ్యతలను అప్పగించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోరా జాన్సన్ ఎ.ఎన్.సి.లలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య, కరీంనగర్**




నగరంలోని కోరా జాన్సన్ ఎ.ఎన్.సి పాటశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ముందుగా పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రాంరెడ్డి సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి అమ్మవారికి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత చిన్నారులకి భోగి పళ్ళు పోసి వారికి ఉన్నచెడు దిష్టి పోయి సంతోషంగా వుండాలని ధీవించారు. అమ్మాయిలు అబ్బాయి లు రంగవల్లుల పోటీలో పాల్గొన్నారు. ధధుపరి చైర్మన్, డైరెక్టర్లు విద్యార్థులు కలిసి భోగి మంటలు వెలిగించారు. చిన్నారులు ఆట పాటలతో సంక్రాంతి సంబరాలతో గాలి పాటలు ఎగురవేసి ముందుగానే పాటశాల ప్రాంగణాన్నీ కోలాహలంగా మార్చారు. తధుపరి మహిపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి విద్యార్థులకి రంగోలి బహుమతులు ప్రధానం చేసి తల్లితండ్రులకి సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేసారు.

## గొల్లపల్లి శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ నియామకం

**సూర్య, వేములవాడ**



కొనరావుపేట మండలం గొల్లపల్లి (వట్టిమల్ల) శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వ ర్యంలో గొల్లపల్లి (వట్టిమల్ల) గ్రామంలో నూతన కమిటీ నియామకమైంది. అధ్యక్షు డిగా బొంగు రవ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా నూనె చిన్న అంజయ్య, బండ బాలకిషన్, గాజర్ల కొమురయ్య, బండ పర్శయ్యలను నియమించారు. అనంతరం సర్పంచ్ బొంగు ఆమని శ్రీకాంత్ యాదవ్, ఉప సర్పంచ్ బండ గణేష్ యాదవ్ నూతన కమిటీని సన్మానించారు. తదనంతరం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో గొల్లపల్లి (వట్టిమల్ల) సర్పంచ్ బొంగు ఆమని శ్రీకాంత్ యాదవ్, ఉప సర్పంచ్ బండ గణేష్ యాదవ్‌లను ఘనంగా సన్మానించారు.

# తక్షిలా హై స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ లో గల తక్షిలా హై స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా స్కూల్ గ్రౌండ్ లో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా ప్రాంగణాన్ని అందంగా పల్లె వాతావరణం తలపించే విధంగా అలంకరించి ఆలోచింపజేశారు. సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టాలైన భోగి, నోములు, భోగి పళ్ళు, మంగళ గౌరీవ్రతం తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టి పండుగ విశిష్టతను అద్భుతంగా వర్ణించారు.

# తెలుగు పండుగల్లో సంక్రాంతి ప్రత్యేకమైంది

### - ఇప్పలపల్లి సర్పంచ్ జిన్నా రామచంద్రారెడ్డి, శ్రీరాంపూర్ ఉపసర్పంచ్ గోలి సుధాకర్



సూర్య కాల్వ శ్రీరాంపూర్

తెలుగు పండుగల్లో సంక్రాంతి పండుగ ప్రత్యేకమైనదని ఇప్పలపల్లి సర్పంచ్ జిన్నా రాంచంద్రారెడ్డి, శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్ లు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రీసెంట్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి జాఫర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజాహతుల్లా ఆయాజ్, సీఈవో తహబిలాల్, ఎం.డీ జమీర్, ఇప్పల పల్లి సర్పంచ్ జిన్నా రామచంద్రా రెడ్డి, కాల్వశ్రీరాంపూర్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కొత్తకు నిదర్శనంగా రైతులు కష్టపడి పండించిన పంట ఇంటికి రావడం వల్ల సంతోషంతో ఈ పండుగను జరుపుకుంటారన్నారు. పిల్లలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా వేషధారణ లో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. సాంప్రదాయాలు సంస్కృతులకు అనుగుణంగా నైతిక విలువలతో జీవించాలని పిల్లలకు మార్గదర్శకాన్ని చేశారు. తదనంతరం అతిథుల సన్మానం, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. గెలుపొందిన వారిలో ప్రథమ బహుమతి డి.సౌందర్య రూ 2 వేలు,ద్వితీయ బహుమతి టి. స్రవంతి శ్రీరాంపూర్ రూ 15 వందలు, తృతీయ బహుమతి ఇ. భాగ్య లక్ష్మి ఒక వెయ్యి,మూడు ప్రోత్సాహక బహుమతులు బి. శ్రావణి, కె. శిరీష, నిహారిక మరియు విద్యార్థుల విభాగలో ఆరుగురు విద్యార్థిని, విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. పిల్లలు సంక్రాంతి పండుగను ప్రతిబింబించేలా హరిదాసు గోదాదేవి వేషాధారణలతో ముగ్గులు గొబ్బెమ్మలు గాలి పటాలు కోడిపందాల నమూనాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్,వైస్ ప్రిన్సిపల్ షరీఫ్, ఫర్జానా, బైరి రాజ వీరు,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిల్లలను తీర్చిదిద్దడంలో వేదవాస హై స్కూల్ బేష్

### - మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష

సూర్య కాల్వ శ్రీరాంపూర్



పిల్లలను అన్ని రంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దడంలో వేద వ్యాస హై స్కూల్ బేష్ అని కాల్వ శ్రీరాంపూర్ మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస హైస్కూల్లో రంగోలి 2026 ముగ్గుల పోటీలు ,ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వైస్ ఎంపీపీ జూగంటి శిరీష హాజరై సంస్కృతి సాంప్రదాయాల్ని పిల్లలకు తెలిసేలా చేస్తున్న వేద వ్యాసా హై స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని ఆమె అభినందించారు. ముగ్గుల పోటీలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ముగ్గు వేయడం మన చేతికి అలాగే మన మేదస్సుకి మధ్య అనుసంధానం ఉంటుందని, తద్వారా మనం మానసిక ఆనందమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా సంతరిస్తుందన్నారు. రంగవల్లుల్లో చుక్కల ముగ్గుతో పాటు వివిధ సందేశాత్మక ముగ్గుల్ని వేసిన ప్రతి ఒక్కరిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వేదవ్యాస హైస్కూల్లోని అందరి చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. అనంతరం భోగి మంటలు, గాలిపటాల కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి అల్లంల కవిత, ద్వితీయ బహుమతి పోచంపల్లి శ్యామలతో పాటు మారుపాక సౌజన్య ఆకుల రమ గోలి రాజమణి అల్లంల రమ తనుగుల మానస షేక్ బిబి ఫాతిమా తాటి కంటి కోమలత వద్నాల సత్యవతి మారేడుగొండ వాణి కూకట్ల శ్రీనిత తన్నీరు రమ్య మందల సృజన జనగామ అనూష మద్దుల రాణి మిట్టపల్లి సబిత సంఘం రాజశ్రీ నాగుల సౌజన్య ఐలారపు మానస దొడ్ల అరుణ యాంసాని సంధ్య తోండ్ల మౌనిక మర్రి భవిత దొడ్ల శ్రీలత అనుముల కావ్య అనుముల అనూష తదితరులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ డైరెక్టర్ గుర్రం దివాకర్ ప్రిన్సిపాల్ కోట సదయ్య చింతల దేవామని మెట్టు శ్రీకాంత్ పి శ్వేత డి స్వాతి, ఎం శ్రీలేఖ కే అర్చన టీ కావ్య పి కావ్య బి రమ్యశ్రీ కే అరుణ పి మానస డి స్రవంతి స్వరూప రజిత అశోక్ క్రాంతి హరీష్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయం ప్రాంగణంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వట్టిమల్ల గొల్లపల్లి పాలకవర్గం ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన పాలకవర్గం గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. పెద్దమ్మ తల్లి దీవెనలతో వచ్చే ఐదేళ్లలో వట్టిమల్ల, గొల్లపల్లి గ్రామాలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వట్టిమల్ల సర్పంచ్ గుండ వెంకటేష్ గౌడ్, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ మాదుగుల ఆమని-శ్రీకాంత్, ఉపసర్పంచ్‌లు గంగారం సంపత్,బండ గణేష్,వార్డు సభ్యులు జెట్టి హన్మండ్లు, వంకాయల పోషయ్య, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు వంకాయల చిన్న శంకర్, క్యాషియర్ రోడ్డవేణి నరేష్, సలహాదారులు దుండిగల శంకర్, జెట్టి హన్మండ్లు, వంకాయల పోషయ్య, గండి నరేశ్, జెట్టి విజయ్, చిక్కాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలు, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

సూర్య, ఇల్లందకుంట



శాంతిభద్రతలు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కొత్తగా ఎంపికైన సర్పంచులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి కుమార్, తహసిల్దార్ రాజమల్లు లు కలిసి మార్గ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో గ్రామాల్లో ఎదురవుతున్న ప్రధాన సమస్యలైన రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలపై అవగాహన, మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ చట్టపరమైన పరిధిలో సమస్యలను పరిష్కరించాలని సర్పంచులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్ర మంలో అన్ని గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్‌లో విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం మొదటి రోజు

సూర్య ఎలిగేడు



ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో గ్రామ స్థాయి యువతను ప్రోత్సహించే లక్ష్యంతో విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో గ్రామానికి చెందిన యువత 6 క్రికెట్ జట్లు పాల్గొని ఉత్సాహభరితంగా పోటీపడుతున్నాయి. గ్రామంలోని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రీడా కార్యక్రమానికి గ్రామంలో ఉన్న వడ్ల కేంద్రా వినియోగించుకున్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవడంతో పాటు స్నేహభావం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవడమే ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బాపయ్య ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామ యువత క్రీడల్లో ముందుకు రావడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణను అలవర్చుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ రావు, వార్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అమృతేశ్వరాలయంలో బిజెపి నాయకుల పూజలు

సూర్య రామడుగు



కరీంనగర్ పట్టణం రేకుర్తి 19వ డివిజన్ అమృతేశ్వర ఆలయంలో బిజెపిరాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కరీంనగర్ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో హర హర మహాదేవ శివలింగానికి పాలాభిషేకం అర్చన నిర్వహించారు. గజని మహమ్మద్ 1026 సంవత్సరంలో సోమనాథ్ ఆలయం చిహ్నంపై దండయాత్ర చేసి అప్పటివరకు 1000 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 1000 సంవత్సరాలుగా సహనాన్ని పునర్జీవనాన్ని నిరంతరం ఒకేలా ఉండడాన్ని గుర్తుగా శనివారం సోమనాథ్ స్వామి స్వాభిమానపర్వంగా జరుపుకుంటున్నారని అన్నారు. 1951 మే 11 ఇప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెరిచారు. ఇట్టి సందర్భంగా శివలింగానికి అర్చన పాలాభిషేకం నిర్వహించామని అన్నారు. మహాదేవుడు భారతదేశ ప్రజలను ప్రపంచలోని ప్రజలను నిరంతరం కాపాడుతున్నాడని మానవులు చేసే ప్రతి పనిని గమనిస్తున్నారని మానవులు వారి యొక్క కర్మ ఫలాలను అనుభవిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొండపల్లి సతీష్, జిల్లా అధికార ప్రతినిధి సంకిటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల రాము, గోదరి నరేష్, గంట్ల నరసింహారెడ్డి, నాంపల్లి శంకర్, ప్రతాప్ రెడ్డి, రాపెల్లి సంపత్, దుర్గం మోహన్, కిషన్, కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు బిట్స్ పిలానీ యంగ్ అచీవర్స్ అవార్డ్ ప్రదానం

సూర్య జగిత్యాల ప్రతినిధి



ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థుల నుండి జ్యూరీ కమిటీ అవార్డులకు ఎంపిక చేసింది. ఇందులో భాగంగా మెటుపల్లి వాసి, ఐఏఎస్ అధికారి అనుదీప్ దురిశెట్టిని పబ్లిక్ లైఫ్ కేటగిరీలో ప్రతిభావంతమైన సేవలు చేస్తున్నందుకు గాను 'యంగ్ అచీవర్స్ అవార్డు' ను రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అందజేశారు. అనుదీప్ ప్రస్తుతం ఖమ్మం జిల్లా కలెక్టర్ గా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాజస్తాన్ లోని బిట్స్ పిలానీ విద్యాసంస్థ తనను తీర్చిదిద్దిందని అందుకు తన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిర్లా గ్రూప్ సంస్థల చైర్మన్ కుమారమంగళం బిర్లా వర్చువల్ గా ప్రసంగించి అభినందనలు తెలిపారు.

# అనాథ వృద్ధులకు అన్నదానం చేసిన "వీర్ల అభిమానులు"

సూర్య రామడుగు



రామడుగు మండలం వెలిచాల గ్రామంలో స్పందన అనాథ వృద్ధాశ్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామడుగు సింగిల్ విండో మాజీ చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు శనివారం అన్నదానం తో పాటు పండ్లు పంపిణీ చేశారుచేశారు. అన్నదానం చేసిన వారిలో వీర్ల అభిమానులు యాళ్ల జగన్మోహన్ రెడ్డి శనిగరపు అనిల్ కుమార్ బీరెల్లి అనిల్ రావు శనిగరపు అర్జున్ తుమ్మనపల్లి రమేష్ కొంకటి శ్యామ్ ఉన్నారు.

# సుల్తానాబాద్ పట్టణాభివృద్ధికి మరో 15 కోట్లు

## - మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య-సుల్తానాబాద్**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధిలో మరింత వేగం పెంచుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని 11,13,14,15 వార్డుల్లో శనివారం ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. రూ.20 కోట్లతో ఇప్పటికే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మరో 15 కోట్ల రూపాయలను సమకూర్చను ఉన్నట్టు తెలిపారు. సుల్తానాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం రూ. 8.30 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పూసాల శంభుని కుంట చెరువును కూడా మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. శంభునికుంట నుండి ఆరేపల్లి వరకు రోడ్డు ఆధునికరించి డివైడర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లతోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని కోరారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరి మహేందర్, గణేష్,అబ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లు, శ్రీగిరి శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, బిరుదు కృష్ణ, హౌసింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించిన గ్రామ సర్పంచ్

**సూర్య, సెంటినరీకాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల అంగన్ వాడీ కేంద్రంలో అంగన్ వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీని శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మహేందర్ అధ్యక్షతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. గర్భిణీ మహిళలు, బాలింతలకు క్రమ పద్ధతి ప్రకారం ప్రతిరోజు వండిన పౌష్టికాహారంను సెంటర్‌కు వచ్చి భోజనం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకొని, చిన్నారులకు అందుతున్న పోషకాహారం,విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ పిల్లల చదువు ముందే అంగన్వాడి నుండి మొదలై పాఠశాల వరకు కొనసాగుతుందని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ప్రతి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. దీనిలో భాగంగా అంగన్వాడీ టీచర్లు జీ.సులోచన, నాగమణి లు సర్పంచ్, ఉప సర్పంచ్ ను వార్డు సభ్యులను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బాసినేని వినోద్, వార్డు మెంబర్లు, నీలం శ్రీనివాస్,గోసిక విజయ్, సుందిళ్ల శారద,దేగ సందీప్, గోశిక రాజనర్సు,సుందిళ్ల కనకతార, మల్లయ్య,ఆశా వర్కర్ నీలా, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ కంటైనర్ టాయిలెట్ల తరలింపు

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం (రాజన్న ఆలయం) అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ఉన్న భారీ కంటైనర్ టాయిలెట్లను భక్తుల సౌకర్యార్థం భీమేశ్వర స్వామి ఆలయంలోని కోడె క్యూలైన్లు, ఉచిత దర్శనం పక్కన ఏర్పాటు చేశారు.ఈ తరలింపు ప్రక్రియను రెండు క్రేన్ల సహాయంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈ రామకృష్ణారావు, ఏఈఓ జి. అశోక్ కుమార్ పాటు సానిటేషన్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# బావుసాయిపేటలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

## - బహుమతులను అందజేసిన సర్పంచ్ యాస్మిన్ పాషా

**సూర్య కోనరావుపేట**




కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో సర్పంచ్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలందరూ ముగ్గుల పోటీల్లో పాల్గొని వాడవాడలలో రంగురంగుల రంగవల్లులు గొబ్బెమ్మలతో ముగ్గులు వేయడంతో పండగ వాతావరణం నెలకొంది. పల్లె వాతావరణం లో తుతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన పుల్లూరి మమత, కరిమాంచలం హర్షిని, దర్ర జమున లకు పాలకవర్గం చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిక్కల నవీన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో నేతాజీ యూత్ ఫెస్టివల్, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉమెన్ ఎంపవర్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బోనాల రోజ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినీ విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులతో కళకళలాడింది.విద్యార్థినులు తమ సృజనాత్మకతను ప్రతిబిం బించే విధంగా సంప్రదాయ విలువలను చాటే అందమైన ముగ్గులు వేశారు.పోటీలలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను అతిథులు ప్రశంసించారు. ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే కాకుండా వారి సృజనాత్మకత ను వెలికి తీస్తాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. బోనాల రోజా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ కరమైన పండుగలలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. ముగ్గులతో తమ యొక్క కలలను ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు.విద్యార్థినీ విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించి తమ జీవితాలలో ఉన్నతంగా స్థిరపడాలని ఆశించారు.అదేవిధంగా ఉమన్ ఎంపవర్మెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేతాజీ డిగ్రీ కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్విధర్ రావు, కరస్పాండెంట్ నాయిని జగన్మోహన్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్,అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ జాతరలో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీస్తు శేషులు జువ్వాడి రత్నాకరరావు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ జాతరలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్,జిల్లా ఎస్పీ అశోక్,కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, డీసీసీ అధ్యక్షులు నందయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువల జ్యోతితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,సమన్వయం,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ వంటి పోటీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.క్రీస్తు శేషులు శ్రీ జువ్వాడి రత్నాకరరావు జ్ఞాపకార్థంగా ఈ లీగ్‌ను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని, క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు.

# నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో నిషేధిత చైనా మాంజ విక్రయిస్తున్న రెండు షాపుల పైన దాడి చేసి వారి వద్ద ఉన్న నిషేధిత చైనామాంజను సీజ్ చేసిన ఎస్ఐ చిరంజీవి వారిపై కేసులు నమోదు చేసినారు. పట్టణానికి చెందిన ఉప్పుగల యశ్వంత్... ఝాన్సీ రోడ్ కోరుట్ల, సిరిపురం శ్రీకాంత్... శ్రీనివాస్ రోడ్ కోరుట్ల వారిపై కేసు నమోదు చేశారు.కోరుట్ల పట్టణంలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజ అమ్మిన,దానిని ఉపయోగించి ఎవరైనా గాలిపటాలు ఎగురవేసిన, అట్టి చైనామాంజ వలన ఎవరు గాయపడిన కూడా వినియోగించిన వారిపై, అమ్మిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

# గోదాదేవి కళ్యాణానికి రండి...

## - బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘుకు ఆహ్వానం

**సూర్య మెట్‌పల్లి**



మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామంలో ఈనెల 12న జరిగే గోదాదేవి కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘును శనివారం మెట్లచిట్టాపూర్ గ్రామ సర్పంచ్ సుంకెట గంగాధర్ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కాగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెట్లచిట్టాపూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సుంకెట గంగాధర్ ను బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మెట్ల చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్ధం శేఖర్, వీడీసీ నాయకులు జనార్ధన్, తేలు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట గొల్ల, కుర్మ సంఘ ఆధ్వర్యంలో సర్పంచ్ మామిడి రాజుకు సన్మానం

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట గొల్ల కుర్మ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మామిడి రాజు,వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత– మహేష్, రేగుల కార్తీక్, ఎర్రోజు దీపిక – రవితేజ, గామిడి సుశీల, మామిడి శ్రీను, కొట్టె ప్రమీల – వెంకన్న, అంతటి శ్రీకాంత్, కూనబోయిన ఎల్లవ్వ – దేవయ్య, కూనబోయిన రఘు లను శాలువాలతోసన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటానని, గొల్ల, కుర్మ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గొల్ల, కుర్మ సంఘం అధ్యక్షుడు బైరి బాలయ్య, గౌరవ అధ్యక్షుడు ఒగ్గు నర్సయ్య, ఉపాధ్యక్షులు మ్యాకల ఐలయ్య, ఎగుర్ల శ్యామ్, చెలిమిల్ల శ్రీనివాస్, కోశాధికారి ఎగుర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బైరి కనుకయ్య, గొల్ల కుర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో మితిమీరిన రాజకీయ జోక్యం

## -సిఅండ్ఎండి, డైరెక్టర్ ని నియమించక పోవడం సిగ్గుచేటు -ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య, సెంటినరీకాలనీ**

సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం మితిమీరిందని, సింగరేణి సంస్థకు కొత్త గనులు వస్తేనే మనుగడ ఉంటుందని ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సెంటినరీ కాలనీ లోని కేవల్ మహేంద్ర భవన్ లో సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్ ఆధ్వర్యంలో, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థకి చెందిన బొగ్గు మరియు విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం కు చెందిన విద్యుత్ సంస్థలు వాడుకొని రూ.47 వేలకోట్లు బకాయిలు పడ్డారని, వాటిని ఇంతవరకు సింగరేణి కి చెల్లించకపోవడంతో సంస్థ ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారైందని వారు తెలిపారు. దీనివల్ల సంస్థలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోయాయని, ముఖ్యంగా కార్మికుల కు ప్రతి నెల వేతనాలు చెల్లింపులకు సంస్థ బ్యాంకు నుంచి అప్పులు చేసి ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సంస్థ కు కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, లేకుంటే సంస్థ భవిష్యత్తులో కొనసాగడం కష్టమని, కొత్త గనులు ప్రైవేటు కు ఇవ్వకుండా సింగరేణి కి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంస్థ కు శాశ్వత మైన సిఅండ్ ఎండి, డైరెక్టర్ (ఫైనాన్స్) ని నియమించక పోవడం వల్ల గుర్తింపు సంఘం ఏఐటియుసి తో యాజమాన్యం అంగీకరించిన



డిమాండ్ లపై అమలు కోసం సర్క్యులర్ జారీ కాకా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని వారు పేర్కొన్నారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, మెడికల్ బోర్డు ను నిర్వహించకపోవడం, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్ పై ఇన్ కంటాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇచ్చి నెలలు గడిచిన ఇంతవరకు పరిష్కారం చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం కోల్ బెల్ట్ శాసనసభ్యులు సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తప్ప ఇతర పార్టీల కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్ట సభల్లో మాట్లాడకపోవడం విచారకరమని వారు పేర్కొన్నారు. సింగరేణి లో మితిమీరిన రాజకీయ జోక్యం వల్ల సంస్థ దివాలా తీసే పరిస్థితి ఉందని వారు ఆరోపించారు. గుర్తింపు సంఘం కాలపరిమితి 2026 సెప్టెంబర్ వరకు ఉన్న విషయం తెలిసి కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో టిబిజికేఎస్ సంఘం రెండు సంవత్సరాలు గుర్తింపు సంఘం కాలపరిమితి ఉంటే ఆరు సంవత్సరాల వరకు ఉన్న ఎన్నికలు పెట్టాలని ఎందుకు అడుగలేదని, పైగా ఎన్నికలు పెట్టొద్దని సింగరేణి భవన్ లో యాజమాన్యం తో కుమ్మకై సమావేశం నిర్వహించిన సంఘాలు ఏఐటియుసి గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియకముందే ఎన్నికలు నిర్వహించాలని అడగడం హాస్యాస్పదంగా ఉందని, కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ సంఘం ఐఎన్టీయూసీ కంపెనీ కి రావాల్సిన రూ.47 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఇప్పించడం చాతకాదు కానీ, కార్మికుల సమస్యల పరిష్కారం లో ఏఐటియుసి వైఫల్యం చెందిందని ప్రచారం చేయడం సరైంది కాదని వారు మండిపడ్డారు. సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి యూనియన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, బ్రాంచ్ సెక్రటరీ ఏంఆర్ సి రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటిరావు, ట్రెజరర్ వెంకటస్వామి, ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-1, ఓసీపీ-2, అడ్రియాల, సిహెచ్ పి, ఎస్ అండ్ పిసి అన్ని గనులు, డిపార్ట్మెంట్ లోని ఫిట్ సెక్రటరీలు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు, షిఫ్ట్ సెక్రటరీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ , మైన్స్ కమిటీ , టెంపుల్ కమిటీ , క్యాంటీన్ కమిటీ, యూనియన్ డెలిగేట్స్, యూనియన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు

## -ప్రారంభించిన సర్పంచ్ అరెల్లి రమేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలోని సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆరెల్లి రమేష్,ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల కారస్పాండెంట్ సయ్యద్ నజీర్, పింగిలి మల్లారెడ్డి లతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ముగ్గుల పోటీలలో తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సృజనాత్మకతను అద్భుతంగా ప్రదర్శించారు. సర్పంచ్ ఆరెల్లి రమేష్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయా లను



పిల్లల్లో నాటేందుకు ఇలాంటి ముగ్గుల పోటీలు ఎంతో అవసరమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లలలో దాగి ఉన్న కళాప్రతిభను వెలికి తీయడమే కాకుండా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. పాఠశాల కారస్పాండెంట్ సయ్యద్ నజీర్ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తక పరిమితమే కాకుండా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలన్నారు. సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులలో సృజనాత్మకత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నామని వివరించారు. పోటీ ముగింపులో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. శ్రీలేఖ మొదటి బహుమతిగా రూ. 3,333, ఎస్. అనుష ద్వితీయ బహుమతిగా రూ. 2,222, కవిత తృతీయ బహుమతిగా రూ. 1,111 నగదు బహుమతులు అందుకున్నారు. అదనంగా ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పింగిలి మల్లారెడ్డి, నవీన్, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెలెస్టియల్ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలుగు రాష్ట్రాలలో మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి సంబరాలు సిరిసిల్ల సెలెస్టియల్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా సంక్రాంతి వేడుకల్ని ఆనంద ఉత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు .సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అశోక్ నగర్ లో గల సెలెస్టియల్ హైస్కూల్లో సంక్రాంతి,భోగినీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు వివిధ



కులవృత్తులను ప్రదర్శిస్తూ ఆహుతులను ఆకట్టుకున్నారు.మరోవైపు బొమ్మల కొలువులను ఏర్పాటు చేసి చిన్నారులకు బోడ పండ్లు పోస్తూ ఆశీర్వదించారు.ఇంకొక వైపు హరిదాసులు, రైతులు,వివిధ కులవృత్తుల వేషధారణలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. సంక్రాంతి పర్వదినం అంటే భోగి మంటలు ఆ మంటల్లో పాలను పొంగిస్తూ ఉత్సాహంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు వివిధ పాటలపై నృత్యాలు చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఇట్టి సంక్రాంతి వేడుకలు సెలెస్టియల్ స్కూల్ కరస్పాండెంట్ బుర్ర రాధ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# ఈనెల 18న గంగమ్మ జాతరకు ఏర్పాటు

**సూర్య సిరిసిల్ల టౌన్**



మాఘ అమావాస్య సందర్భంగా ఈనెల 18న సిరిసిల్ల మాండవ్య నది తీరంలో వెలసిన శ్రీ గంగా దేవి జాతరకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు.దేవాలయ ఆవరణలో పిచ్చిముక్కల తొలగింపుకు శ్రీకరం చుట్టారు.మాఘ అమావాస్య రోజున సిరిసిల్లలో జరిగే గంగమ్మ జాతర, కళ్యాణ మహోత్సవం సందర్భంగా గంగపుత్ర సంఘం ఏర్పాట్లు ప్రారంభించారు.ఈనెల 18 ఆదివారం రోజున గంగమ్మ జాతర ఘనంగా జరుగుతుండగా దేవాలయానికి రంగులు వేసి అందంగా ముస్తాబ్ చేస్తున్నారు. మరోవైపు దేవాలయ ఆవరణలో వెలసిన పిచ్చి మొక్కలను,గుంతలను జెసిబి సహాయంతో చదును చేశారు.వేలమంది భక్తులు ఇట్టి వేడుకలకు హాజరవుతుండగా వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గంగపుత్ర సంఘం వారు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఇట్టి కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు వంగల కనకయ్య, సొసైటీ అధ్యక్షుడు వంగల రాజనరసయ్య, ఆర్గనైజర్ గడప ప్రవీణ్,క్యాషియర్ కూర శ్రీధర్, ప్రచార కార్యదర్శి నర్సయ్య,మాజి అధ్యక్షులు గడప కృష్ణహరి,వంగల కనకయ్య,సభ్యులు గడప శ్రవణ్ పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలి

## -వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్

**సూర్య, సెంటినరీకాలనీ**



రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలని రామగిరి మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. సుందిళ్ల గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ రైతు నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు . ఈ సందర్భంగా ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర పథకాలు అందడానికి, మద్దతు ధర కోసం, సబ్సిడీ కొరకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులకు భవిష్యత్తులో పీఎం కిసాన్ నిధులు వేచి అవకాశం లేదు అని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నెంబర్ తో సమీపంలో ఉన్న మీ సేవ కేంద్రాన్ని కానీ వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రైతు నమోదులో ఏఈఓ మౌనిక, వార్డ్ మెంబర్స్ రైతులు పాల్గొన్నారు.

# రామకృష్ణ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



సంక్రాంతి పండగ మన తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను పెంపొందించడానికి తోడ్పడుతుం దని శనివారం రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలలో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొని మన సంప్రదాయాలను తెలియజేసే విధంగా సంక్రాంతి ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,అధ్యాపక బృందం మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం లో రజక సంఘం నూతన కార్య వర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మైలారం తిరుపతి, ఉపాధ్యక్షులు దుంపేటి దేవరాజ్, ప్రధాన కార్యదర్శి దుంపేటి పర్శరాములు కోశాధికారి మైలారం రమేష్, కార్యదర్శి గా మైలారం లక్ష్మిరాజం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిరసనలు సిగ్గుచేటు

## - బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవిక మిషన్ గ్రామీణ్ అని పేరు పెడితే దానిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిరసన ర్యాలీలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునివ్వడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పిలుపునిచ్చారు. రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై నమ్మకం లేకనే గతంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించిందని తెలంగాణలో నిర్మిస్తున్న రెండు పడకల ఇళ్లకు ఇందిరమ్మ పేరు ఎందుకు పెట్టారని అసలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఇందిరమ్మకు ఏమి సంబంధమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రజాస్వామ్య బద్దంగా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి మెజార్టీ ఎంపీల అభిప్రాయం మేరకు పథకం పేరు మార్చిందని విధివిధాలను మరింత మెరుగుపరిచిన విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి బారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ



ప్రజలకు చెందాల్సిన డబ్బులకు జవాబుదారి తనం పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. ఉపాధి కూలీల పని దినాలు గతంలో 100 రోజులు ఉంటే ప్రస్తుతం 125 రోజులకు పెంచిందని ఉపాధి హామీ కూలీల వేతనాన్ని కూడా పెంచిందని ఇట్టి వేతనాలను నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. నకిలీ జాబ్ కార్డులో ఏరివేత పనికి హాజరు కాకున్నా రికార్డుల్లో హాజరైనట్టు నమోదు చేయడం మొదలగు విషయాలను నిరోధించడం నూటికి నూరు శాతం డిజిటలైజేషన్ ఆధార్ సీడింగ్ జియో ట్యాగింగ్ ఎన్ ఎం ఎస్ ఎస్ యాప్ డిబిటి నిధుల పర్యవేక్షణపై పనుల ఎంపికలో మార్పు సోషల్ ఆడిట్ లాంటివి గ్రామసభల ముందు జవాబుదారితనంగా ఉండడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే స్కాములు చేసి కమిషన్లు దొబ్బిన కాంగ్రెస్ పార్టీ గగ్గోలు పెడుతుందని ఇది కాంగ్రెస్ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శమని అన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, బెజ్జారపు లవన్ కుమార్, బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కన్వీనర్ మరిపల్లి సత్యం, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, సీనియర్ నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, కస్తూరి సత్యం, కయితి శంకర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనకల నవీన్, రాపర్తి రాజు, ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, మండల అధ్యక్షులు కొలుముల రాజుపాల్, కుమ్మరి తిరుపతి, పంచరి విజయ్, ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న,పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, గడ్డల లక్ష్మి, కదర్ల లావణ్య, భానుప్రియ, సోమలక్ష్మి, జున్ను సంతోష్, రాధా కిషన్ రావు, ధర్మేందర్, గోపి, ముద్దం గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ లో గల ఆరోగ్య హాస్పిటల్ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడిని కాపాడారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడకు చెందిన గొల్లపెల్లి అఖిల్ అనే 22 సంవత్సరాల యువకుడు గత సంవత్సరం డిసెంబర్ 24 న ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడగా ట్రాక్టర్ అఖిల్ ఛాతిపై నుండి వెళ్లింది. ఈ ఘటనలో అఖిల్ పక్కటేముకలు, కిడ్నీలు, ఊపిరితిత్తులు వంటి కీలక అవయవాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చికిత్స నిమిత్తం జగిత్యాల ఆరోగ్య హాస్పిటల్ కు తరలించగా ఇక్కడి వైద్యులు 3 గంటల పాటు శ్రమించి శస్త్ర చికిత్స చేశారు. దాదాపు వారం రోజుల పాటు వెంటిలేటర్ పై ఉంచి నిరంతర పర్యవేక్షణలో చికిత్స అందించి యువకుని ప్రాణాలు కాపాడారు. ప్రస్తుతం యువకుడు నిఖిల్ పూర్తిగా కోలుకోగా ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. యువకుడికి అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన ఆరోగ్య హాస్పిటల్ వైద్యులు డా. నవీన్, డా. వీరేంద్ర, డా. శ్రీనివాస్, డా. సౌజన్య రెడ్డి లకు బాధిత యువకుని కుటుంబ సభ్యులు, సన్నిహితులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదర్శ అటవీశాఖాధికారి అశోక్ రావు

**సూర్య జగిత్యాల అర్బన్**



ఆదర్శ జిల్లా అటవీశాఖ అధికారిగా పూసాల అశోక్ రావు పేరొందారని టీ పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ సమావేశ మందిరంలో వయో వృద్ధుల చట్టం పై అవగాహన సదస్సు, రిటైర్డ్ జిల్లా ఆటవీ శాఖ అధికారి 65 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ విస్మరించే వారు శిక్షార్హులేనన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో సీనియర్ సిటీజేన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ఆదర్శ జిల్లా అటవీశాఖ అధికారిగా,జిల్లా సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడుగా పూసాల అశోక్ రావు చేస్తున్న సేవలను కొనియాడారు. తన పదవీ కాలంలో అడవుల సంరక్షణకు అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వం నుంచి అవార్డులు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,కోశాధికారి వెళముల ప్రకాష్ రావు, ఎమ్.డి.యాకూబ్, రిటైర్డ్ అటవీశాఖ అధికారులు వి.పురుషోత్తమ రావు,బాలే శేఖర్, కే.సత్యన్నారాయణ,ఎమ్.డి.ఎక్బాల్, ,సింగం గంగాధర్, రాజ్ గోపాల్ చారి, బండారు ముత్తయ్య,సయ్యద్ యూసుఫ్, ప్రసాద్ ,బాలయ్య,యాకూబ్ హుస్సేన్, లచ్చయ్య, జలజ,కరుణ,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

**సూర్య,రాయికల్**



సుప్రసిద్ధ సోమనాథ్ ఆలయం పై 1025 జనవరిలో గజనీ మహమ్మద్ అత్యంత క్రూరమైన దాడి చేసి ఈ ఏడాది 2026 నాటికి 1000 సంవత్సరాలు గడుస్తున్నా తరుణం లో ఇప్పటికి కళ చెదరని ఆలయం గా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ చరిత్రలో అత్యంత పవిత్రమైన ఆలయాన్ని ధ్వంసం చేసినప్పటికీ, ఎంతోమంది అవిరళ కృషి ఫలితంగా నేడు సోమనాథ్ ఆలయ వైభవం ప్రపంచవ్యాప్తంగా వెలుగొందుతోందని, ఆలయ పునరుద్ధరణలో కీలక ఘట్టం 1951లో డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ చేతులమీదుగా ఆలయ పునర్నిర్మాణం జరిగి నేటికీ 75 ఏళ్లు (అమృతోత్సవం) పూర్తవుతుందన్నారు.ఇట్టి చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ఓంకార జపం చేస్తూ,పంచాక్షరి నామాన్ని సామూహికంగా జపం చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, ఆలయ నిర్వాహకులు ఏనుగందుల రమేష్,ప్రధాన కార్యదర్శి కునరపు భుమేష్,బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, అల్లే నరసయ్య,తోకల శంకర్,నాయకులు బొడుగం శ్రీకాంత్ రెడ్డి,సామల సతీష్, శ్రీగద్దె సుమన్, కైరం సుదర్శన్, కట్కం కిషోర్ ,దాసరి సంతోష్, సదుల అశోక్, తిరుకోవెల సురేందర్, సందెల అభి,నాయకులు కార్యకర్తలు

# మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరాలి

## - బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

**సూర్య మెట్‌పల్లి**



ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో మెట్‌పల్లి మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరేయాలని, ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీజేపీ సొంతం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోబోతున్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలో సుమారుగా 49 శాతానికి పైగా బీజేపీ ఓటు బ్యాంకు పెరగడం శుభ పరిణామం అన్నారు. గతంలో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగిన బీజేపీ ఓటు బ్యాంకు ప్రస్తుత ఎన్నికల్లో కలిసి వచ్చే అంశమని పేర్కొన్నారు. వార్డుల్లో పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థిని గెలిపించుకోవడానికి సాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా కృషి చేస్తే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించనుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మీ, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేట విజయ్, కుడుకల రఘు, అన్ని వార్డుల బీజేపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ సముదాయ దుకాణములకు వేలం పాట

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రం లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం యొక్క దుకాణముల కిరాయి బహిరంగ వేలములు జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. ఇట్టి దుకాణముల కాలపరిమితి 01-02-2026 నుండి 31-01-2029 వరకు అనగా 3 సంవత్సరాలకు గాను దుకాణం.1 తాటిపాముల జ్ఞానేశ్వర్ 9900/- లకు,దుకాణం 2 కాముని నరేష్ 9150/- లకు దుకాణం.3.పారుపాటి ప్రేమ్ సాగర్ 11200/- లకు,దుకాణం 4 చౌడారపు సతీష్ 11700/- లకు,దుకాణం.5 సిరిపురం మల్లేశ్ 11500/- లకు, దుకాణం.6 కాడ భూమయ్య 11700/- లకు హెచ్చుపాట పాడి నెల వారి కిరాయికి దక్కించుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,ఆలయ కార్యనిర్వాహణాధికారి ముద్దం విక్రమ్ గౌడ్,ధర్మకర్తలు గణేష్,రాజేందర్, దేవాదాయ శాఖ సిబ్బంది శివకేశవ్, రవీందర్,సతీష్, శర్మ,పద్మ,మల్లారెడ్డి పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి మనీష్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన ఎనుగంటి రాజు ఇటీవలి మరణించగా వారి కుటుంబానికి శనివారం మనీష్ ఫౌండేషన్ చైర్మన్ జిల్లా రాజు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ మృతిని తల్లి పోషవ్వ కొడుకు మృతిని తట్టుకోలేక మరుసటి రోజే చనిపోవడం తెలిసిందే. వారి కుటుంబానికి ఎదైన సహాయం చేయాలని మా మనీ శ్ ఫౌండేషన్ ద్వారా రూ: 5000 వేల ఆర్థిక సహాయం చేశామని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మొలిగే శ్రీనివాస్, తోట గంగారెడ్డి, పొన్నం నరేందర్, మోతుకూరి నర్సయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిరసనలు సిగ్గుచేటు

## - బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవిక మిషన్ గ్రామీణ్ అని పేరు పెడితే దానిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిరసన ర్యాలీలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునివ్వడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పిలుపునిచ్చారు. రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై నమ్మకం లేకనే గతంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించిందని తెలంగాణలో నిర్మిస్తున్న రెండు పడకల ఇళ్లకు ఇందిరమ్మ పేరు ఎందుకు పెట్టారని అసలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఇందిరమ్మకు ఏమి సంబంధమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రజాస్వామ్య బద్దంగా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి మెజార్టీ ఎంపీల అభిప్రాయం మేరకు పథకం పేరు మార్చిందని విధివిధాలను మరింత మెరుగుపరిచిన విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి బారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ



ప్రజలకు చెందాల్సిన డబ్బులకు జవాబుదారి తనం పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. ఉపాధి కూలీల పని దినాలు గతంలో 100 రోజులు ఉంటే ప్రస్తుతం 125 రోజులకు పెంచిందని ఉపాధి హామీ కూలీల వేతనాన్ని కూడా పెంచిందని ఇట్టి వేతనాలను నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. నకిలీ జాబ్ కార్డులో ఏరివేత పనికి హాజరు కాకున్నా రికార్డుల్లో హాజరైనట్టు నమోదు చేయడం మొదలగు విషయాలను నిరోధించడం నూటికి నూరు శాతం డిజిటలైజేషన్ ఆధార్ సీడింగ్ జియో ట్యాగింగ్ ఎన్ ఎం ఎస్ ఎస్ యాప్ డిబిటి నిధుల పర్యవేక్షణపై పనుల ఎంపికలో మార్పు సోషల్ ఆడిట్ లాంటివి గ్రామసభల ముందు జవాబుదారితనంగా ఉండడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే స్కాములు చేసి కమిషన్లు దొబ్బిన కాంగ్రెస్ పార్టీ గగ్గోలు పెడుతుందని ఇది కాంగ్రెస్ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శమని అన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, బెజ్జారపు లవన్ కుమార్, బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కన్వీనర్ మరిపల్లి సత్యం, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, సీనియర్ నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, కస్తూరి సత్యం, కయితి శంకర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనకల నవీన్, రాపర్తి రాజు, ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, మండల అధ్యక్షులు కొలుముల రాజుపాల్, కుమ్మరి తిరుపతి, పంచరి విజయ్, ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న,పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, గడ్డల లక్ష్మి, కడర్ల లావణ్య, భానుప్రియ, సోమలక్ష్మి, జున్ను సంతోష్, రాధా కిషన్ రావు, ధర్మేందర్, గోపి, ముద్దం గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ లో గల ఆరోగ్య హాస్పిటల్ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడిని కాపాడారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడకు చెందిన గొల్లపెల్లి అఖిల్ అనే 22 సంవత్సరాల యువకుడు గత సంవత్సరం డిసెంబర్ 24 న ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడగా ట్రాక్టర్ అఖిల్ ఛాతిపై నుండి వెళ్లింది. ఈ ఘటనలో అఖిల్ పక్కటేముకలు, కిడ్నీలు, ఊపిరితిత్తులు వంటి కీలక అవయవాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చికిత్స నిమిత్తం జగిత్యాల ఆరోగ్య హాస్పిటల్ కు తరలించగా ఇక్కడి వైద్యులు 3 గంటల పాటు శ్రమించి శస్త్ర చికిత్స చేశారు. దాదాపు వారం రోజుల పాటు వెంటిలేటర్ పై ఉంచి నిరంతర పర్యవేక్షణలో చికిత్స అందించి యువకుని ప్రాణాలు కాపాడారు. ప్రస్తుతం యువకుడు నిఖిల్ పూర్తిగా కోలుకోగా ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. యువకుడికి అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన ఆరోగ్య హాస్పిటల్ వైద్యులు డా. నవీన్, డా. వీరేంద్ర, డా. శ్రీనివాస్, డా. సౌజన్య రెడ్డి లకు బాధిత యువకుని కుటుంబ సభ్యులు, సన్నిహితులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## త్రిలింగ సంగమేశ్వర శివాలయంలో.. 'ఓంకార జపం' విశేష పూజా లో .. బిజెపి మండల నాయకులు..

**సూర్య బోయినపల్లి**



మండలంలోని విలాసాగర్ గ్రామంలో గల అతి పురాతన త్రిలింగ సంగమేశ్వర శివాలయం లో నిర్వహించిన 'ఓంకార జపం' విశేష పూజా కార్యక్రమాల్లో బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశు రామ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ సోమనాథ్ స్వాభిమాన పర్వ్ మన దేశపు ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తుంది.వెయ్యి ఏళ్ల క్రితం, 1026లో సోమనాథ్ క్షత్రంపై మొదలైన వరుస దాడులు ఏవీ కూడా భారతదేశపు ఆత్మస్థైర్యాన్ని, అచంచలమైన విశ్వాసాన్ని లేదా మన నాగరికత యొక్క సంకల్పాన్ని అణచివేయలేకపోయాయి.సోమనాథ్‌పై దాడి చేసిన వారు కాలక్రమేణా చరిత్ర పుటల్లో అదృశ్యమైపోయారు. కానీ సోమనాథ్ క్షత్రం మాత్రం నేటికీ సగర్వంగా, అత్యున్నతంగా నిలిచి ఉంది.భారతీయ వారసత్వాన్ని గౌరవిస్తూ, ప్రజలందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుంకపాక చక్రవర్తి, మారం ఉపేందర్, పసికంటి వెంకటేశం,ముసుకు విజయేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు,అర్చక భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరిన ఇల్లంతకుంటలో రిలే నిరాహార దీక్ష

**సూర్య,ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలకేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం కు మూడవ రోజుకు కొనసాగింది.ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి మండల రోడ్డు సమస్యలతో పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని,మినీ స్టేడియం ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. సమస్యలు పట్టించుకోరా అవకాశ వాద రాజకీయాలు మానుకోవాలని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఆమరణ నిరాహార దీక్ష కు వెనకాడబోనని తేగేసి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు గుండ్రేడ్డి రాజు,బిజెపి రాష్ట్రనాయకులు మ్యాకల మల్లేశం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పసుల బాలరాజు, సిపిఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సావనపెల్లి మల్లేశం,బిఎస్పీ జిల్లా నాయకులు ఏనుగుల లింగన్న,సిపిఐ జిల్లా నాయకులు గరిగె రవి,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు కుంటాల రామచెంద్రం, నాయకులు తాడూరి రాజేశం,గరిగె శ్రీనివాస్,సావనపెల్లి ప్రవీణ్, ఎల్లయ్య,బాబు,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి జాతరలకు ఊర్లకు వెళ్తున్నారా ఇంటి భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

### - సీఐ ప్రసాద్ రావు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ.**




8వ కాలనీ గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిసర ప్రాంతంతో పాటు గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు సంక్రాంతికి ఊర్లకు స్వస్థలాలకు వెల్లేవారు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఇతర పనులకై వెళుతున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాదరావు ప్రజలకు సూచించారు. పండుగ సమయంలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున ప్రజలు తమ పిల్లలతో కలిసి స్వస్థలాలకు లేదా జాతర్లకు వెళ్ళినప్పుడు ఇంట్లో దొంగలు పడే అవకాశం ఉందని ఊర్లోకి వెళ్తున్నప్రజలు సింగరేణి ఉద్యోగులు మీ ఇంటికి తాళం వేసుకొని తాళం వేసిన విషయము కనబడకుండా డోర్ కర్టెన్ వేసుకోవాలని ఇంటి ముందు వెనకాల లైట్లు వేసి ఉంచాలని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ఇంట్లో గల విలువైన వస్తువులు అనగా బంగారం డబ్బులు బీరువాలో దాచి ఉంచకుండా బ్యాంకు లాఖరులో భద్రపరుచుకోవాలని లేదా తమ వెంట తీసుకుని వెళ్లాలని ఊరికి వెళ్తున్న విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలని అన్నారు దీని వలన మీ ఇంటిపై పోలీసు వారు ప్రత్యేకంగా ఉంచడం జరుగుతుందని మీ కాలనీలోకి అపరిచితులు కొత్త వ్యక్తులు మీకు తారసపడినప్పుడు వెంటనే వందకు డయల్ చేసి చెప్పాలని తెలిపారు. ముఖ్యంగా ఒంటరిగా ఉన్న మహిళను చూసి అపరిచిత వ్యక్తులు వారితో మాట్లాడి ఏదైనా ఇంటి అడ్రస్ లేదా ఎవరి వివరాలైనా అడిగి మీరు వారితో మాట్లాడుతున్న క్రమంలో ఆదమరచి ఉన్నప్పుడు మెడలోని బంగారం ఎత్తుకుపోయే అవకాశం ఉంది కాబట్టి కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సిఐ సూచించారు.

## కవ్వంపల్లికి స్వాగతం పలికేందుకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య. ఇల్లంతకుంట.**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియామకమైన అనంతరం తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా శనివారం బెజ్జంకి క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ కు ఘన స్వాగతం పలికేందుకు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల సర్పంచ్ లు, సీనియర్ నాయకులు భారీగా తరలివెల్లారు.ఈ సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దళితుల ఉద్ధరణ కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఇందిరా హయాం నుంచే కాంగ్రెస్ పార్టీ ఎస్సీల సంక్షమానికి



పాటుపడుతూ వస్తోందన్నారు. దళితులకు, పేదలకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్ మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు. అదే విధానాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ కొనసాగిస్తున్నారని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ అడవిని కట్టబెట్టడం ద్వారా ఎస్సీలకు, పార్టీకి మరింత సేవ చేసే అవకాశం లభించిందని,ఇందుకు పార్టీ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ,రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, మీనాక్ష నటరాజన్ తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఇల్లంతకుంట ఏఎంసీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిపి లు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్,అధికార ప్రతినిధి పసుల వెంకటి,పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎలుక రామస్వామీ, ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,ఉప సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి మనీష్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తక్క ల్లపల్లి గ్రామానికి చెందిన ఎనుగంటి రాజు ఇటీవలి మర ణించగా వారి కుటుం బానికి శనివారం మనీష్ ఫౌండేషన్ చైర్మన్ జిల్లా రాజు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లా డుతూ మృతిని తల్లి పోషవ్వ కొడుకు మృతిని తట్టుకోలేక మరుసటి రోజే చనిపోవడం తెలిసిందే. వారి కుటుంబానికి ఏదైన సహాయం చేయాలని మా మనీ శ్ ఫౌండేషన్ ద్వారా రూ: 5000 వేల ఆర్థిక సహాయం చేశా మని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మొలిగే శ్రీనివాస్, తోట గంగారెడ్డి, పొన్నం నరేందర్, మోతుకూరి నర్సయ్య తదితరులు ఉన్నారు.